THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 89 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 1-7-1954 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా.

దరలు పడిపోకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రంగాగారి సూచన

— 6 వ పేజీ

ఆంధ్రపత్రిక

పిల్లలకు జాతీయాభిమానం అలవర్చాలి: తణుకుసభలో రామసుబ్బమ్మగారి ఉద్బోధ

— 3 వ పేజీ

అధ్యక్షునితోపాటు ఐదుగురితో తుంగభద్రబోర్డు పునర్నిర్మాణం

ప్రపంచ శాంతికి సమిష్టిగా నిరంతరకృషి

చర్చిల్ ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 29: ప్రపంచశాంతికీ, ఆయుధాల తగ్గింపుకూ సమిష్టి కృషిని కొనసాగించటానికి తాము నిశ్చయించినట్లు బ్రిటిష్ ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ కృషిలో తాము అత్యంత సన్నిహితంగా సహకరించగలమనికూడా వారు తెలియజేశారు.

తాము శాంతికి ప్రజాస్వామ్యాలన్నిటినీ బలపరుస్తున్నామనీ, న్యాయమైన శాంతినే కోరుకున్నట్లు వాదా, కర్తవ్యా నిరూపించే దేశాలన్నిటితోనూ తాము స్నేహాన్ని కోరుకున్నామని ఆ వాయకద్వయం ప్రకటించింది.

బ్రిటన్, అమెరికాల విధానాల్లో సామాన్యాంశాలు చాలా ఉన్నవనీ ఆ ప్రకటన వివరించింది. ఈ సంయుక్త ప్రకటనను జారీచేసేముందు ఈడెన్, డల్లెస్ ఇద్దరితోనూ చర్చించటం జరిగింది.

'మా జీ' స్వతంత్ర దేశాల ఉద్ధరణ

మాస్కో రేడియో వ్యాఖ్య

... అలీ కమిషన్ ... సందర్శనం

'ఎర్ర' నౌకా దళానికి గవర్నర్ బందీ

బంగాళా ఖాతంలో భారత నౌక విన్యాసాలు

ఢిల్లీ యుద్ధనౌక, జూన్ 29: దిగువ బర్మా, తూర్పు మలయా తీరాల్లో ఉన్న ఒక 'ఎర్ర' రాజ్యపు నౌకాదళం 'నీలి' రాజ్యమయిన మద్రాసుపై దండెత్తి గవర్నరు, ముఖ్యమంత్రి మొదలైన రాజకీయ ప్రముఖులను బందీ చేసి తీసుకుని పోయింది. ప్రస్తుతం కలకత్తా ప్రాంతంలో ఉన్న నీలి రాజ్యపు నౌకాదళం ఆ 'ఎర్ర' నౌకాదళాన్ని అండమాన్, నికోబార్ ద్వీపాల మధ్య అటకాయించటానికి పరుగెత్తి పోతున్నవి" అని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి ఢిల్లీ యుద్ధ నౌకలో నుంచి తెలియజేస్తున్నాడు.

బంగాళాఖాతంలో భారతీయ నౌకాదళ విన్యాసాలను ఇతడు ఈ విధంగా వర్ణించాడు.

ఆంధ్ర, హైద్రాబాద్, మైసూరు, కేంద్రప్రభుత్వ ప్రతినిధులకు స్థానం: అధ్యక్షస్థానానికి ఢిల్లీనామినేట్‌చేయాలని నిర్ణయం

బెంగుళూరులో శ్రీ నందా, ప్రకాశం, హనుమంతయ్య ప్రభృతుల మంతనాల పర్యవసానం

బెంగుళూరు, జూన్ 29: తుంగభద్రబోర్డు మరింత పాటవంగా పనిచేయటానికి వీలుగా పునర్నిర్మించటానికి నిర్ణయం జరిగింది.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జి. ఎల్. నందా ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంపంతులు, మైసూరు ముఖ్యమంత్రి కె. హనుమంతయ్యగారలతో ఇవాళ సంప్రదింపులు జరిపిన మీదట ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ చర్చలకు ఆంధ్ర ఉపముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి, మైసూరు పబ్లిక్‌వర్క్సుమంత్రి కె. సంజప్ప, మైసూరు విద్యుచ్ఛక్తిశాఖామంత్రి డాక్టర్ నాగగౌడగారలు హాజరైనారు.

ఈ సంప్రదింపులతర్వాత ఒక పత్రికా ప్రకటన వెలువరించారు. ఈ బోర్డులో ఒక అధ్యక్షుడు, నలుగురుసభ్యులు ఉంటారని పేర్కొనబడింది. ఒక సభ్యుని కేంద్రం నామినేటు చేస్తుంది. ఆంధ్ర, మైసూరు, హైద్రాబాదు ప్రభుత్వాలు ఒకరొకరిని నామినేటు చేస్తాయి. ఈ బోర్డు ఛైర్మన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.

పి. డబ్ల్యు. డి. కోడ్, ఎలక్ట్రిసిటీ నిబంధనావళిక్రింద ఈ బోర్డు రాష్ట్రప్రభుత్వ అధికారాలను కలిగి ఉంటుంది.

ఉభయతారకం కాగలపనుల నిర్వహణకు ఒకటికానీ, అంతకు మించికుగానీ కార్యనిర్వాహక వర్గాలను బోర్డు నియమిస్తుంది. కార్యదర్శినికూడా బోర్డే నియమిస్తుంది.

బోర్డు ప్రధాన కార్యాలయం "డామ్" స్థలంవద్దనే ఉంటుంది. నిర్మాణానికి సంబంధించిన పనులనేకాక, నీటిసరఫరా వ్యవహారాన్ని, ప్రాజెక్టు పూర్తికాగానే నిర్వహణనూ బోర్డే చూస్తుందని పత్రికాప్రకటనలో వివరించబడింది.

కేంద్రఇరిగేషన్ మంత్రి శ్రీ నందా రాష్ట్రంలోఉండే అయిదురోజులలో, మైసూరులోని కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శిస్తారు.

తొలి వార్తలు

మైసూరు, జూన్ 29: తుంగభద్రా ప్రాజెక్టు సంబంధంలో సంప్రదింపులు నడుపడానికి ఈవేళ బెంగుళూరులో సర్వసన్నాహాలు జరుగుచున్నవి. కేంద్ర ప్రభుత్వ పరముగ శ్రీ గుల్జారీలాల్ నందాగారు, ఆంధ్ర ప్రభుత్వ పరముగ శ్రీ సంజీవరెడ్డిగారు, మైసూరు ప్రభుత్వం తర్పున శ్రీ కడిదాల్ మంజప్పగారు సంప్రదింపులలో పాల్గొందురు. నందాగారు ఈవేళ వచ్చారు. సంజీవరెడ్డిగారు నిన్ననే వచ్చినారు.

శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికాప్రతినిధులతో మాటలాడుచూ తుంగభద్రా బోర్డునకు తగినన్ని అధికారాలు లేవందున సక్రమముగా నడచుటలేదని ఆంధ్ర ప్రభుత్వము ఆక్షేపించిందనీ, బోర్డు పునర్నిర్మాణానికి మైసూరు ప్రభుత్వము ఆమోదించగలదని ఆశించుచున్నాననీ అన్నారు. ఒక సందర్భంలో ప్రాంతీయ ప్రభుత్వాలు అనుకూలమైన ఒడంబడికకు రానప్పుడు కేంద్ర ప్రభుత్వము కలుగజేసుకొని తీర్మానం చేయగలదనీ, అటువంటి పరిస్థితికి అవకాశం కలుగబోదనీ అన్నారు.

ఆంధ్రకు విద్యుచ్ఛక్తి అవశ్యకత

మైసూరు విద్యుచ్ఛక్తిని ఆంధ్రకు సరఫరా చేసే విషయం తాము మైసూరు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి నాగన్నగౌడగారితో సంప్రదించనున్నామనీ, రాయలసీమలో ఇప్పుడు హిందూపురంవరకు సప్లయి చేస్తున్నారనీ, ఇంకను రాయలసీమకు విద్యుచ్ఛక్తి అవసరం ఎంతైనా ఉన్నదనీ, మైసూరు ప్రభుత్వము తమకు ఎంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినా కూడా అంతటినీ కొవ...

ప్రపంచ శాంతికి బర్మా చైనాల సమైక్య కృషి

ఉభయరాజ్యప్రధానుల సంయుక్త ప్రకటన

లండన్, జూన్ 29: విశ్వశాంతి పెంపొందింప చేయడానికి చైనా బర్మాలు కృషి చేస్తవని ఇరు దేశప్రధానులూ ఒక సంయుక్త ప్రకటనచేస్తూ పునరుద్ఘాటించారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రసారం చేసింది.

ఇండియా చైనాల మధ్య అంగీకరించబడిన ఐదు సిద్ధాంతాలూ బర్మా చైనాల భావి సంబంధాలకు కూడా ఆధారభూతాలుగా అంగీకరించ బడినవని ఈ ప్రకటన తెలియచేసింది.

పెకింగ్ రేడియో ప్రకారం జూన్ 30 వ తేదీ ఉదయాన ఈ సంయుక్త ప్రకటనని నవచైనా వార్తాసంస్థ ప్రసారం చేసింది.

ప్రధాని నూ తో చర్చలు

రంగూన్, జూన్ 29 చౌ-ఎన్-లై, ప్రధాని 'నూ' లు నిన్న సాయంకాలం సుమారు మూడు గంటలసేపు జరిపిన చర్చలలో ప్రధాన విషయం ఇండో చైనా సమస్య అని తెలుస్తూంది. ఈ చర్చలలో బర్మా విదేశాంగ మంత్రి క్యావ్‌నయిన్ కూడా పాల్గొన్నారు.

పరస్పర దురాక్రమణలకు పూనుకోమని ఆసియా దేశాలు ఒప్పందం చేసుకోవాలన్న విషయంకూడా వీరు చర్చించారు. ...

... లు అక్రమంగా ప్రవేశించి, పంచమాంగదళం ఏర్పాటు చేసుకుని బర్మా పురోభివృద్ధికి అడ్డు తగలగలరనే భయం ఉన్నదని ఈ పత్రిక వ్రాసింది.

ముత్తంమీద బర్మా పత్రికలు అన్నీ చైనా బర్మా ప్రధానుల సమావేశం శుభావహాము నిహార్థించాయి. దీనివల్ల ఆసియా శాంతికి ఎంతో దోహదం జరుగగలదనే ఆశాభావం వెలిబుచ్చాయి.

నిన్నటి చర్య అనంతరం ప్రధాని నూ బసలో చౌ విందుకు వచ్చారు. మళ్ళీ చర్చలు జరిగాయి. నేటి చర్చలకు విదేశాంగమంత్రి రాలేదుగాని, ఆయనతో ఇంతకుముందు సుదీర్ఘ సమాలోచనలు జరిపారు.

నేడు ప్రధానులు ఇరువురూ బర్మాలో కొమింటాంగు దురాక్రమణల గురించి చర్చించారని తెలుస్తూంది.

పెద్దపెద్ద దేశాలు, ఈవిధంగా చిన్న దేశాలపై ఔద్ధత్యానికి దురాక్రమణల కే పూనుకోవడం భావ్యంకాదని, తను దారి తాము చూసుకుని బాగు పడడానికి చిన్న దేశాలను వదిలివేయాలనీ వాటి స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని ప్రధాని 'నూ' చౌతో అన్నారని తెలుస్తూంది.

చర్చల అనంతరం ప్రధాని చౌ ఎన్ లై సుప్రసిద్ధ సగోడా శ్వేదగాన్‌ను సందర్శించారు.

హాంకాంగ్ నుంచి పెకింగుకు ప్రయాణం

గ్వాటిమాలా తారుమారు స్థితి; కొత్త ప్రభుత్వ పతనం

సీనార్ మాన్‌జాన్ నాయకత్వాన సైనిక పాలక వర్గం: ప్రెసిడెంట్ డయజ్ అరెస్టు

తక్షణ యుద్ధవిరమణకు విద్రోహులతో రాయబారం

గ్వాటిమాలా సిటీ, జూన్ 29: మూడురోజుల క్రితం గ్వాటిమాల అధ్యక్షపదవి స్వీకరించిన కర్నల్ కార్లాస్‌డయజ్, అతడి సైనికపాలకమండలి రాజీనామాచెయ్యగానే, సీనార్ మాన్‌జాన్ అధ్వర్యాన మరొక సైనికపాలకమండలి ఏర్పడింది.

ఈ కొత్త ప్రభుత్వం కర్నల్‌డయజ్‌ని అరెస్టు చేసిందట.

సీనార్ మాన్‌జాన్. డయజ్ మండలిలో విశ్వాసపాత్రుడు ఒకనమ్యుడు. ఇవ్వాళ గ్వాటిమాల అధిపతి.

ఈమాన్‌జాన్ మండలివారు గ్వాటిమాలలో తక్షణ యుద్ధ విరమణకై విద్రోహుల ముఠాదారు కర్నల్ ఆర్మాస్‌తో సంప్రదింపులు ప్రారంభించారనిగ్వాటిమాలరేడియో వార్తలు తెలుపుతున్నాయి.

మూడురోజుల క్రితంవరకూ అధ్యక్షుడుగావున్న జాకోబ్ ఆర్బెంజ్ రాజీనామా చెయ్యగానే కర్నల్ డయజ్ అధ్యక్షుడయ్యాడు.

గ్వాటిమాల నుంచి విద్రోహుల ముఠాని పూర్తిగా పెకలించేవరకూ పోరాటం సాగిస్తానని ఈయన అన్నాడట.

ఆ మూడురోజులలో కొన్ని మార్పులు జరిగాయి. డయజ్‌ని అరెస్టు చేసి, మాంజాన్ అధ్యక్షుడయ్యాడు.

గ్వాటిమాలకు అమెరికన్ పరిశీలకులు

వాషింగ్టన్, జూన్ 29: నానాటికీ దిగజారుతున్న గ్వాటిమాల పరిస్థితులుచూసి అక్కడ పరిశీలనకు వెళ్లనున్నట్లు అంతర అమెరికా శాంతి సంఘం వారు నిర్ణయించారు.

ఇంతలో అమెరికా స్టేటుశాఖ సహాయ కార్యదర్శి హెన్రీ హాలండ్ వచ్చి గ్వాటిమాలలో మూడో ప్రభుత్వం ఏర్పడిందనీ, ఈ సైనిక ప్రభుత్వం పరిశీలకుల ఆగమనానికి సుముఖమేనని అక్కడి ఉద్యోగి ఒకరు చెప్పారనీ అన్నారు.

దీనిమీదట, ఈ పరిశీలక సంఘం వారు గ్వాటిమాలకు వెళ్లడానికే నిశ్చయించారు.

అమెరికాలో విదేశాంగ మంత్రుల సమావేశం

అంతర్జాతీయ కమ్యూనిజం నుంచి, అమెరికా సంరక్షణకు తగిన చర్యలు తీసుకునే నిమిత్తం ఆలోచించడానికి అమెరికాలోని విదేశాంగ మంత్రులందరూ సమావేశం కావాలని అమెరికన్ రాష్ట్రాలను కొన్నిలు నేడు కోరింది.

గ్వాటిమాలలో కమ్యూనిస్టు జోక్యంవల్ల రాగల ప్రమాదం గురించి చర్చించేందుకు విదేశాంగ మంత్రులు సమావేశం కావలసిందని మొన్న అమెరికా, దానితోపాటు మరి తొమ్మిది అమెరికన్ రాష్ట్రాలూ కలిసి చేసిన విజ్ఞప్తిని అనుసరించి ఇది జరుగుతుంది.

ఈ సమావేశం జూలై 7 జరుగుతుంది.

గ్వాటిమాల కాంగ్రెసురద్దు

కర్నల్ మాంజాన్ అధ్వర్యాన ఆదివారం రాత్రి ఏర్పడిన సైనికమండలి ప్రభుత్వం గ్వాటిమాల కాంగ్రెసును రద్దుచేసిందని గ్వాటిమాల రేడియో నేడు ప్రకటించింది. ఈ కాంగ్రెసు గ్వాటిమాలా ప్రజలకు ప్రాతినిధ్యం ...

... వహించలేదని ఈ ప్రకటన తెలియచేసింది. రాజీనామా ఇచ్చిన కర్నల్ డయజ్ అర్జంటీనాకు పారిపోయాడని ఇక్కడికి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

కర్నల్ ఆర్మాస్‌తో యుద్ధ విరమణ సంప్రతింపులు

గ్వాటిమాల నగరం జూన్ 30: గ్వాటిమాల నూతన అధిపతి కర్నల్ మాంజాన్ ఇవాళ విద్రోహిముఠా అధిపతి కర్నల్ ఆర్మాస్‌ను కలుసుకుని యుద్ధవిరమణ సంప్రతింపులు జరుపుతాడని తెలుస్తూంది.

పొరుగురాష్ట్రం ఎల్ సాల్వెడార్‌లో ఈ సమావేశం జరుగుతుంది.

గ్వాటిమాలలో అమెరికా రాయబారికూడా ఎల్ సాల్వెడార్‌కి వెళతారని, సంప్రతింపులకు తోడ్పడతారట.

కొండపల్లివద్ద ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

విజయవాడ, జూన్ 30: ఢిల్లీనుండి మద్రాసుకు వచ్చే గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్, ఇంజన్ కొండపల్లివద్ద పట్టాలు తొలగినందున, 6 గంటలు ఆలస్యంగా యిక్కడికి వచ్చింది. కొండపల్లి విజయవాడకు 12 మైళ్లలో ఉన్నది.

బండి కొండపల్లి స్టేషన్‌లోకి ప్రవేశిస్తుండగా, ఇంజన్ వెనుకభాగం ఇరుసు విరిగిందని అందువల్ల ఇంజనుపట్టాలు తొలగి క్రిందపడిందనీ తెలిసింది.

విజయవాడనుండి బ్రేక్‌డౌన్ స్పెషల్‌ను కొండపల్లి పంపారు. 11-35 గం|| లకు జి. టి. ఎక్స్‌ప్రెస్ మళ్లీ ప్రయాణం ప్రారంభించింది.

కమ్యూనిస్టులతో ఒప్పందం చేసుకునే ఆసియారాజ్యాలకు అమెరికా ఆర్థికసహాయం రద్దు

—విదేశ వ్యవహారాల కమిటీ నిర్ణయం

వాషింగ్టన్, జూన్ 29: ఆసియాలో కమ్యూనిస్టు దేశాలతో పరస్పర దురాక్రమణ నివారణ ఒప్పందం చేసుకునే ఏ దేశానికైనా సరే, ఆగ్నేయఆసియా సైనిక సహాయ పథకం ప్రకారం అమెరికా ఇవ్వదలచినసహాయం రద్దు చేయబడాలన్న తీర్మానాన్ని అమెరికా ప్రతినిధులసభ విదేశ వ్యవహారాల కమిటీ నేడు ఆమోదించింది.

... ఉన్నదని ప్రధాని మెండెస్ ఫ్రాన్సు నిన్నరాత్రి విలేకరులగోష్ఠిలో అన్నారు.

రాయబారి డిలన్ ప్రకటన

యూరప్ రక్షణవ్యవస్థ ఆపరాగా జర్మనీ పునరాయుధీకరణను అడుపు చేయడమో, లేక జర్మనీకి తిరిగి స్వతంత్రజాతీయ సైన్యం ఏర్పాటు కానివ్వడమో ఫ్రాన్సు వెంటనే తేల్చి చెప్పవలసిన సమయంవచ్చిందని పారిస్‌లో అమెరికన్ రాయబారి డిలన్ నేడు ఒక విందు సందర్భంలో అన్నారు.

మంచిగాని చెడ్డగాని యూరప్‌తో పంచుకుంటామని గత ఎన్నికలలోనే జర్మనీ ప్రజలు వ్యక్తపరచారు.

దీన్ని సమర్థించి, జర్మన్ ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తి ఇప్పించడం అత్యవసర విషయమని అమెరికా అభిప్రాయపడుతున్నది. యూరప్ రక్షణ వ్యవస్థ గురించి, ఫ్రెంచివారు ఇదమిద్ధమని గట్టిగా తేల్చుకోలేక పోతున్నందువల్ల జర్మన్‌ల విషయం రెండేళ్లుగా వాయిదా పడుతూ వచ్చింది.

ఇప్పుడు ఫ్రాన్సు ఒక నిర్ణయం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

జర్మనీ పునరాయుధీకరణని యూరప్ రక్షణ వ్యవస్థలో కంట్రోలు చేయాలా? లేక, స్వతంత్ర జర్మన్ జాతీయసైన్యం ఏర్పాటు కానివ్వాలా అనే ప్రశ్నకి ఫ్రాన్సు జవాబు చెప్పాలి అని రాయబారి డిల్లన్ అన్నారు.

పసిఫిక్‌లో ప్రత్యేక విమానదళం

... వరకూ సుస్థిరంగా ఏర్పడి ఉన్న విమాన స్థావరాలపై అజమాయిషీ ఇచ్చి కట్టుదిట్టం చేసే నిమిత్తం ఒక ప్రత్యేక పసిఫిక్ విమానదళాన్ని అమెరికా ప్రభుత్వం నెలకొల్పుతున్నదని నేడు వెల్లడించబడింది.

అమెరికా విమానదళ ప్రజాసంబంధశాఖ డైరెక్టరుగా ఉంటున్న మేజర్ జనరల్ స్టోరీస్మిత్ ఈ కొత్తదళానికి అధిపతిగా నియమించ బడతాడట.

ఈ ప్రాంతంలోని విమానాలపైనా, ఇక్కడినించి ఆగ్నేయాసియాకు వెళ్లే విమానాలపైనా, దళాలపైనా ఈయనకు అధికారం ఉంటుంది.

ఈ ప్రత్యేక వైమానికదళం వచ్చే ... నుంచి అధికారంలోకి వస్తుందట.

ఫ్రెంచిప్రధానితో అమెరికన్ రాయబారి చర్చలు

పారిస్, జూన్ 28: వాషింగ్టన్‌లో జరిగిన చర్చిల్-ఐసెన్‌హోవర్ చర్చల గురించిన వివరాలు తెలియ చేసే నిమిత్తం నేడు ఇక్కడి అమెరికన్ రాయబారి డగ్లస్ డిలన్ ఇవాళ ప్రధాని మెండెస్ ఫ్రాన్సును కలుసుకున్నారు.

సుమారు 30 నిముషాలు జరిగిన ఈ సమావేశంలో ఇండోచైనాగురించి కూడా వీరు చర్చించారు.

వాషింగ్టన్ చర్చల అనంతరం ...

హైద్రాబాద్‌లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత సెకండరీ విద్య

—విద్యామంత్రి ఆమోదం

హైద్రాబాదు, జూన్ 28: ఉన్నత పాఠశాల విద్యవరకూ పత్రికా రచయితల పిల్లలకు ఉచితంగా బోధించాలన్న హైద్రాబాదు పత్రికా సంపాదకుల సభవారుచేసిన సూచనను విద్యామంత్రి శ్రీ గోపాలరావ్ ఎక్బోటే ఆమోదించారు.

సంపాదక సంఘ కార్యదర్శి శ్రీ అక్తర్ హసన్ పత్రికా రచయితల సుస్థిరించి నేడు ఒక విజ్ఞప్తి చేశారు: పాఠశాలలు తెరుస్తున్నారు గనుక, పాఠశాలలలో వారివారి పిల్లలు ఏ తరగతి చదువుతున్నదీ తమకు తెలియపరిస్తే, ఈ సదుపాయం లభించగలందులకు ఏర్పాటుచేయబడగలదనీ, ఈ సదుపాయం కేవలం ...

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం: కార్యక్రమ వివరాలు

కర్నూలు, జూన్ 30: ... ప్రకటించబడినట్లు ... మూర్తులతో అనగా న్యాయమూర్తులు శ్రీ కె. సుబ్బారావ్, ఉమామహేశ్వరం, చంద్రారెడ్డిగారలతో ఆంధ్ర హైకోర్టు ప్రారంభమవుతుంది. మద్రాసు హైకోర్టుకు చెందిన ఈ ముగ్గురు న్యాయమూర్తులూ ఆంధ్ర హైకోర్టుకు నియమించబడ్డారు.

జూలై అయిదవ తేదీ ఉదయం పదిగంటలకు గుంటూరులో ఆంధ్ర హైకోర్టును కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖమంత్రి డాక్టరు కైలాస్ నాథ కట్జూగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం వివరాలివి: (1) ప్రార్థన (ఎ) వేదపఠనం (బి) సంగమాతరం గేయగానం (2) ఆంధ్ర హైకోర్టు జూలై అయిదవ తేదీన గుంటూరులో పని ప్రారంభిస్తుందని ఆంధ్రగవర్నరు ఇచ్చిన ఉత్తరువులూ, ప్రధానన్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం ఉత్తరువులనూ ఆంధ్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి చదువుతారు (3) ప్రధానన్యాయమూర్తిచేత, ఇతర న్యాయమూర్తుల చేత గవర్నరు పదవి స్వీకారప్రమాణం చేయిస్తారు (4) ఆంధ్రహైకోర్టును ప్రారంభోత్సవం జరపవలసిందిగా కేంద్రహోంశాఖమంత్రి డాక్టరు కట్జూగారిని అభ్యర్థించుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారి ప్రసంగం (5) కేంద్ర హోమ్ శాఖమంత్రి డాక్టరు కైలాస్ నాథ్ కట్జూగారు ఆంధ్ర హైకోర్టును ప్రారంభోత్సవం జరుపుతారు. (6) మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ గారి ప్రసంగం (7) ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావ్ గారి ప్రసంగం (8) ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ప్రసంగం (9) న్యాయశాఖమంత్రి శ్రీ ... (10) జనగణమన జాతీయ గేయగానం.

జూలై అయిదవతేదీ ఉదయం పది గంటలకు గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం ...

(2 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ ప్రథమ 1954 సం॥ జూలై 1 గురువారం శు॥ ప్రథమ 16-4 పున రా 1-40వర్జ్యం 14-6 ల15-38కు.

శు॥ ద్వితీయ జూలై 2 శుక్రవారం శు॥ ద్వితీయ 14-46 పుష్య రా 1-24 వర్జ్యం 9-36 ల 11-11 కు.

ఆంధ్రపత్రిక

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ ప్రథమ గురువారం

తుంగభద్ర బోర్డు

తుంగభద్ర ప్రాజెక్టు బోర్డును అయిదుగురు సభ్యులతో పునర్నిర్మాణం చేయడానికి ఆంధ్ర, మైసూరు, హైద్రాబాదు ప్రభుత్వాలు అంగీకరించినవి. కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జరీలాల్ నందాగారి అధ్యక్షతన ...

... రయ్యే విద్యుచ్ఛక్తిని ఆంధ్రకు లభింపకుండా చేయాలని పట్టుదలగా వున్నది. తమ అవసరాలుపోను, మిగిలిన విద్యుచ్ఛక్తిని మాత్రమే ఆంధ్రరాష్ట్రానికి ఇవ్వగలమని మైసూరు ప్రభుత్వం పేచీపెట్టింది. అంతటితో తుంగభద్ర విద్యుచ్ఛక్తి పనిలో ప్రతిష్టంభన యేర్పడినది. ఈ విషయాన్ని ఆంధ్రమంత్రులు క్రిందటిమాసం వెల్లడిచేశారు. తుంగభద్ర బోర్డువని సక్రమంగా సాగడంలేదని ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారు ప్రకటించారు. ఈ ప్రమాదాలను నివారించవచ్చుననే ఇదివరలో మేము సర్వాధికారం గల ప్రత్యేక బోర్డును నియమించడం అవసరమని సూచించియుంటిమి తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయడానికే గాక, పూర్తి అయిన అనంతరం ప్రాజెక్టుకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాల నిర్వహణకు కూడా ఇట్టిబోర్డు అవసరం. బోర్డు నిర్మాణంలో ప్రాజెక్టుకు చెందిన వివిధప్రాంతాలకు ప్రాతినిధ్యం వుండడం ఎంత అవసరమో, బోర్డు కార్యక్రమం నిర్విఘ్నంగా, సవ్యంగా జరిగేవిధంగా ఈ సభ్యులను నియమించడం కూడా అంతే అవసరం.

హైకోర్టు అవతరణ కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

ఆగ్నేయాసియాలో 'శాంతిప్రాంతం' ఏర్పాటు

చౌఎన్‌లే చేసిన సూచన

కొలంబో, జూన్ 29. ఆగ్నేయాసియాలో శాంతిప్రాంతం ఒకదానిని ఏర్పాటుచేయటం అత్యవసరమని చైనా ప్రధాని చౌ ఎన్ లే మొన్న ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో జరిపిన సమాలోచనల్లో వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఆసమాలోచనలను గురించి ప్రధాని నెహ్రూ సింహళప్రధాని కొటేలవలకు పంపిన సందేశంలో ఈ విషయం సూచించబడిందని సింహళ పత్రికలు వెల్లడించినవి.

ఇండొచైనాలో పరిష్కారం కుదరటమేకాక, ఆసియాదేశాలు సన్నిహితస్నేహసంబంధాలను నెలకొల్పుకొనటం అవసరమని చౌఎన్‌లే హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఒకరి వ్యవహారాల్లో మరొకరు జోక్యం కలిగించుకోరాదన్న విషయమై చౌ చాలా పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తున్నది.

జరిగిన మూడు రోజులూ ఈజిప్టు పత్రికల్లో ఆ వార్తకే ప్రాధాన్యత వహించినవి. ఈజిప్టు నవచైనాను గుర్తించక పోయినా ఆ విషయమై శ్రద్ధ వహించి ఉన్నదని ఈ వార్తల ప్రాధాన్యత నిరూపిస్తున్నదని ఈజిప్టు రాజకీయ వర్గాలు వ్యాఖ్యానించారు.

ఆసియాను అర్థంచేసుకునేందుకు ప్రయత్నించాలి

పోలీసు కస్టడీలో 23 మంది కార్మికులు

సింహళ ప్రభుత్వ వర్గాల సుముఖత

పాకిస్తాన్‌కు నెహ్రూ సందేశం

ఈజిప్టు హర్షం

ఫ్రెంచి దాస్యంనుంచి విముక్తమైన యానాంలో స్వాతంత్ర్యోత్సవాలు

భారతజాతీయ పతాక ప్రతిష్ఠాపన: నూతన మంత్రివర్గ పదవీస్వీకారం

కాకినాడ, జూన్ 28: ఫ్రెంచిదాస్యంనుంచివిముక్తమైన యానాం, నిన్న వైభవోపేతంగా స్వాతంత్ర్యోత్సవం జరుపుకున్నది. ప్రజానీకం అత్యుత్సాహంతో స్వాతంత్ర్యోత్సవంలోపాల్గొన్నారు.

... పరులు, కమిటీ సిబ్బందిచేత పోలీసు వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఉత్సవ సందర్భసార్థం ఆశేష ప్రజ జాతీయపతాక పీఠంవద్ద గుమిగూడారు.

జాతిమత వివక్షత లేకుండా దేశ ప్రేమాన్ని, ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకొని నిష్పాక్షికంగా తనవిధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తానని, యానాం పరిపాలనాధిపతి ప్రమాణం స్వీకరించారు. పాలకమండలిసభ్యులు శ్రీయుతులు మద్దింశెట్టి సత్యం, కనకాల ...

దానికి, జోరుగా వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వేలాది జనం వచ్చారు. పట్టణములో తోరణాలతో జాతీయ పతాకలతో, అర్చీలతో శోభాయమానంగా అలంకరింపబడింది.

సాయంత్రం 3 గంటలకు పరిపాలన మండలివారు, పరిపాలనాధిపతి బంగళాలో చేనేతి విందుచేశారు. మహాత్మాగాంధి, పండిత నెహ్రూ ప్రభృతి భారత నాయకుల చిత్రపటాలను చక్కగా అలంకరించిన రథంపై అమర్చి, పెద్ద ఊరేగింపు జరిపారు.

సాయంత్రం 6 గంటలకు మేయరు శ్రీ యం. సత్యంగారి అధ్యక్షతన బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు పైడా వెంకటసుబ్బారావు, ఎం. పి. కస్తూరి సుబ్బారావు, ప్రభృతి యూనియన్ నాయకులు హాజరైనారు.

హైకోర్టు ప్రారంభోత్సవానికి సన్నాహాలన్నీ దాదాపు పూర్తి

ఇరుగుపొరుగు హైకోర్టు న్యాయమూర్తులకు ప్రముఖులకు ఆహ్వానాలు

"న్యాయనగర్ గుంటూరు"

సైకిళ్ల దిగుమతి కోటా హెచ్చింపు

భారతప్రభుత్వ నూతన విధానం

న్యూఢిల్లీ, జూన్ 29: 1954 జులైనుంచి డిసెంబర్ వరకు 60 రకాల వస్తువుల దిగుమతులను ఉదారంగా అనుమతిస్తూ భారత ప్రభుత్వం నేడు కొత్త విధానాన్ని ప్రకటించింది.

కొన్ని సరుకుల కోటాల తగ్గింపు

సంపాదకునకు లేఖలు

హైకోర్టు ప్రారంభానికి శుభముహూర్తం

అయ్యా, ఆంధ్రహైకోర్టు ప్రారంభోత్సవమునకు, 5-7-54 తేదీ పంచమి సోమవారం, పూర్వ ఫల్గుణి నక్షత్ర యుక్త సింహలగ్న మందు, (స్థిరలగ్నం ఏకాదశస్థానంలో గురు, బుధ, రవి శుక్ర చతుర్గ్రహములు గలవు.) 10 గం. 10 ని. లకు ముహూర్తం సర్వవిధాలా బాగున్నది.

ఇట్లు, ... సుబ్బారావు.

* * *

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

అయ్యా, 21-6-1954 తేదీగల ఆంధ్రపత్రికలో స్కూలుఫైనలు పరీక్షాఫలితాలు సప్లిమెంటరీ జాబితా ఆంధ్రప్రభుత్వము ప్రకటింపనున్నట్లు వెల్లడి చేయబడినది. ...

"ప్రత్యూషం" కావ్య సమర్పణ

ప్రొద్దుటూరులో సభ

ప్రొద్దుటూరు, జూన్ 27: "కృతినిచ్చుట, పుచ్చుకొనుట మన వాఙ్మయములో అనాదిగా వచ్చుచున్న సంప్రదాయము. కృతికర్త ఒకవ్యక్తిమీద తనకున్న భక్తివిశ్వాసములను వెల్లడించుటకై ఆ వ్యక్తికి తన కావ్య మంకితమొసర్చును. ఇది పవిత్రమైనది. కృతి సమర్పణ యీవూరిలో జరుగుట యిదియే ప్రథమము. జీర్ణించిపోయిన యీ పూర్వ సంప్రదాయమును పునరుద్ధరించి నేడిమలు జరుపుచున్న యీ యువకవులు అభినందనీయులు." అని ఈనెల 28 వ తేదీ "ప్రత్యూషము" అనే ఖండకావ్యాన్ని సరస్వతీపుత్ర శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులవారికి కృతి సమర్పించుటకు శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో యేర్పాటు చేసిన సభకధ్యక్షత వహించిన మహాకవి శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రిగారు అన్నారు.

ఈ ఖండకావ్యమును సుబ్బయ్య, రాజన్న, గోపాలకృష్ణ అను యువకవిత్రయము రచించారు.

ఈ సభకు ప్రారంభోత్సవము జరుపుతూ కవి సార్వభౌమ కిరీటి శ్రీ డి. రాజశేఖర శతావధానిగారు "ప్రత్యూషము" లోని నవ్యతను, ఉత్కృష్టతను, చమత్కృతులను కొనియాడిరి.

సభాధ్యక్షులు మహాకవి గడియారం శేషశాస్త్రిగారు యీవిధంగా ప్రసంగించారు. "కృతినిచ్చుట పుచ్చుకొనుట వాఙ్మయములో అనాదిగా వచ్చుచున్న సంప్రదాయము. ఒకవ్యక్తిమీద తనకున్న భక్తివిశ్వాసములు వెల్లడించుకొనుటకై కృతికర్త ఆ వ్యక్తికి తన కావ్యాన్ని అంకితమిచ్చును. ఇది పవిత్రమైన కార్యం. ఇట్టి యీవూరిలో యిదివరకెన్నడూ జరుగలేదు. ఆ గౌరవమునుపొంది యీ కవులు కృతార్థులు, ఆదర్శప్రాయులు అయినారు. వీరు నిన్న మొన్నటివరకూ ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించిన చిరంజీవులు. ఈనాడు కృతిపతులై పూర్వ సాంప్రదాయములు జీర్ణించిపోతున్న యీకాలంలో వాటి నవలు జరుపుచున్న యీ కవులు అభినందనీయులు."

"నేటి ఉన్నత పాఠశాలా విద్యతో యీ యువకవుల రచనలను పోల్చిన వీరిలో నేదియో నిగూఢమైన పూర్వజన్మసంస్కార మిట్లు వికసించినదని నా భావన. నిరంతర పరిశ్రమతో పెద్దలసేవతో దైవదత్తమైన యీ భాగ్యమును సుసంపన్నము చేసికొని, మహాకావ్య రచనలలో చరితార్థము చేయవలెనని యీ చిరంజీవుల గోరుచున్నాను. భగవంతుడు వీరికట్లనుగ్రహించుగాక!" రచయితల తరఫున శ్రీ కె. సుబ్బయ్యగారు మాట్లాడుతూ ఏనాడో తమ హృదయాలలో అంకురించిన కోంకలత యీనాడు పుష్పించినదనీ ముగ్గురు మహాకవులను ఒక్కసారు ఒక్క వేదికమీద గాంచు భాగ్యము ప్రసాదించిన యీదినము సాహిత్యాభిమానులందరికి పర్వదినమనీ వారు ముగ్గురు సంస్కృతికి జీవగర్రలనీ, తమ రచనలను ఒకచోట కూర్చుటలోని ఆంతర్యమును వివరించి, తమ కృతిభర్తయగు శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులవారి గుణగణములు, కవితాశక్తులు, పాండిత్యమును ప్రశంసించిరి. వారు ఆంధ్రభాషకు చేయుచున్న అపారసేవకు ప్రతిఫలముగాగాక కృతజ్ఞతాసూచకముగ తమ కావ్యమును అంకితము గైకొనవలసినదిగా అభ్యర్థించారు.

శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులవారు కృతిని స్వీకరించుచూ, సాహిత్యరంగములో తమకుగల అనుభవములను వివరించి తమ శిష్యులను కృతికర్తలను హృదయపూర్వకముగ ఆశీర్వదించారు.

బాలకవి సుధాకర యస్. రాజన్నగారును, శ్రీ నరసింహారెడ్డిగారును "ప్రత్యూషము" నుండి కొన్ని పద్యములు చదివి వినిపించారు.

కొర్రపాటి శ్రీ కె. సుబ్బయ్యగారు మహాకవి గడియారం వెంకటశేషశాస్త్రి కవిసార్వభౌమ డి. రాజశేఖర శతావధాని, సరస్వతీపుత్ర శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యుల గార్లకు పట్టు వస్త్రములు బహూకరించి సన్మానించారు. శ్రీయుతులు [illegible] నారాయణ, రాజు, [illegible], వి. కొండా రెడ్డి, ఎ. కె. మునీ, ఎ. [illegible] గార్లు "ప్రత్యూషము"ను యువకవులను ప్రశంసించారు. కొర్రపాటి వందనములతో సభ ముగిసింది.

[illegible] నుంచి సరిగా ధరలురాక యీ వస్తువుల [illegible] విశేషంగా నష్టపడుతూవచ్చారు. [illegible] అప్పులపాలు అయ్యారు. [illegible] చాలా అవకతవకలు జరుగుతాయి. [illegible]

[illegible]

[illegible] 7 కోట్లు [illegible] 100 రూపాయలు [illegible]

[illegible]

ఉత్తర వియత్నాంను వదులుకోడానికి ఫ్రాన్సు సంసిద్ధత

— సయాం అడ్డుపుల్ల

న్యూయార్కు, జూన్ 29: "ఉత్తర వియత్నాంతో హానోయ్, హైఫాంగ్‌లను వియత్మిన్‌లకు వదిలివేసి, తాము దక్షిణ వియత్నాంతో సైగాన్‌ను వుంచుకునేందుకు ఫ్రాన్సు ఇష్టపడుతున్నట్లు నాకు తెలియవచ్చింది. అయితే నేను మాత్రం ఆ పద్ధతి పనిచేయదనీ, హానోయ్, హైఫాంగ్‌లు పోతే సైగాన్‌కూడ పోతుందనీచెప్పాను" అని సయాం విదేశాంగమంత్రి వాన్ నేడిక్కడ సమితికార్యాలయంలో వెల్లడించారు.

ఉత్తర వియత్నాంను ఫ్రాన్సు వదులుకోటానికి సిద్ధంగా ఉన్నట్లు తనకు ఎవరు తెలియజేశారో మాత్రం ఆయన తెలియజేయలేదు.

"లావోస్, కాంబోడియాల తాటస్థ్యాన్ని రక్షిస్తానని సమితి హామీ ఇవ్వాలి. సమితి హామీలభిస్తే మాకు తృప్తికలుగుతుంది. జెనీవా సమావేశ ఫలితాల కోసం కొంత ఎదురుచూచి, ఆతరవాత మాఫిర్యాదును చర్చించేందుకు సమితి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుజేయకోరుతాము." అని ఆయన వివరించారు.

కొలంబో సభా దేశాలు యుద్ధ విరమణ పర్యవేక్షణ జరపాలన్న బ్రిటిషు ప్రతిపాదన బాగానే ఉన్నదనీ, అయితే అవి సమితి అధ్వర్యాన ఆ పని చేయాలనీ ఆయన అన్నారు. తాను భారత ప్రతినిధి కృష్ణమీనన్ ప్రభృతులను కలుసుకోబోతున్నట్లు ఆయన తెలియజేశారు.

జెనీవా సంప్రదింపులు

ఇండో-చైనా యుద్ధ విరమణ అజ్ఞయిషీ విషయమై ఏర్పడ్డ ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తం ఇక్కడ 9 రాజ్యాలు నేడు 19 వ సమావేశాన్ని జరిపినవి.

కిందటి సమావేశం నుంచీ ప్రతినిధులుస్వాప్రా చౌఏన్‌లే సమావేశ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. అవి కొంత తెలిసినవి కనుక, వ్యవహారం చురుగ్గా సాగగలదని తెలుస్తున్నది.

ఉత్తర ఇండోచైనాలోని తమబలాలను కొత్త వ్యూహాల్లో తీర్చటానికి ఇండో-చైనా తాత్కాలిక సర్వ సేనాని జనరల్ సాలాన నేడు దర్శలు ప్రారంభించారు. దీని ననుసరించి ఫ్రెంచి సేనలు ఒంటరిగా ఉన్న ఆనేక స్థావరాలను ఖాళీ చేసి వచ్చారు. ఫ్రెంచి రిజర్వు దళాలు సంసిద్ధం చేయబడుతున్నవి.

నిన్న హానోయ్ దగ్గర ఒక గ్రామంలో ఫ్రెంచి వియత్మిన ప్రతినిధులమధ్య జరగవలసి వున్న యుద్ధ విరమణ ఏర్పాట్ల సంప్రదింపులు, ముగ్గురు వియత్నాం ప్రతినిధులను (బావ్ దాయ్ ప్రభుత్వ ప్రతినిధులను) రానివ్వవలసిందని ఫ్రెంచి ప్రతినిధులు కోరటాన విడిచిపోయినవి.

డాక్టరు కట్జూకు పౌర సన్మానం

కర్నూలు, జూన్ 30: కేంద్ర ప్రభుత్వ హోంశాఖమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ కట్జూగారికి జూలై 8 వ తేదీన పౌర సన్మానం చెయ్యాలని నిన్న సాయంకాలం జరిగిన సమావేశంలో కర్నూలు పురపాలక సంఘం వారు తీర్మానించారు. చైర్మన్ ఎస్. నరసింహారెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జూలై అయిదవ తేదీన గుంటూరులో ఆంధ్ర హైకోర్టుకు ప్రారంభోత్సవం జరిపిన తరువాత జూలై 8 వ తేదీ డాక్టరు కట్జూ కర్నూలుకు వస్తారు. ఈ పట్టణంలోని మున్సిపల్ హైస్కూలులో జరిగే సభలో డాక్టరు కట్జూగారికి సన్మాన పత్రం సమర్పిస్తారు. ఆ సందర్భంలో అయ్యే ఖర్చులకు గాను రెండు వందల రూపాయలను కూడా మంజూరు చేశారు.

సిద్ధేశ్వరం ప్రాజెక్టును మొదటిపంచవర్ష ప్రణాళికలో చేర్పించే విషయం గురించి ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు అనుకూల వైఖరిని అవలంబించనందుకు విమర్శించుచూ, రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టును చేర్పించమని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించుచూ ఒక తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని వి. హనుమంతరావుగారు ప్రతిపాదించారు.

సాంఘిక శాస్త్ర బోధనకు అవసరమైన పరికరాలను సమకూర్చ డానికి అవసరమైన ధనం విషయంలో మున్సిపల్ హైస్కూలులో ఆ విభాగానికి చెందిన ఉపాధ్యాయుల్ని సంప్రదించి అందుకు కావలసిన డబ్బును మంజూరు చేయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వంద్వారా ప్లానింగు కమిషన్ను అభ్యర్థించాలని మరో తీర్మానంచేశారు. ఈ స్కీముకు సంబంధించిన గ్రంథాలయానికిగాను రెండు వేలఅయిదువందల రూపాయలను మంజూరుచేయించవలసిందిగా ప్లానింగు కమిషన్ను అభ్యర్థించాలని మరో తీర్మానంచేశారు. బహుళార్థసాధక పాఠశాలలుగా రూపొందించదలుచు కొన్న అయిదువందల పాఠశాలల్లో కర్నూలు మున్సిపల్ హైస్కూలును కూడా చేర్చవలసిందిగా ప్లానింగు కమిషన్ను కోరాలని మరో తీర్మానంచేశారు. ఈ తీర్మానాన్ని జె. వెంకరయ్యగారు సభలో ప్రతిపాదించారు.

క్విన్సు మేరీపార్కులో దుకాణాల నిర్మాణానికిగాను ప్రభుత్వం అప్పుగా యిచ్చిన యాభైవేలరూపాయలను పురపాలకసంఘంవారు వినియోగించుకొనవలసిన వ్యవధిని 1955 జనవరి 4 వ తేదీవరకూ పొడిగించవలసిందిగా ఆంధ్రప్రభుత్వాన్ని మరొకతీర్మానంలో కోరారు. ఇందుకుగాను 1954జూలై 4వ తేదీవరకూ మొదటవ్యవధిఇచ్చారు.

గోవాలో దౌర్జన్యాలు: దండిగా సేనల దిగుమతి

ఢిల్లీ ప్రభుత్వవర్గాల ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 29: గోవాలో నానాటికీ ప్రబలిపోతున్న ప్రభుత్వ దౌర్జన్యాల ధోరణి, దాంతోపాటు, ధారాళంగా యూరోపియన్, నీగ్రో సైనికుల దిగుమతి ఢిల్లీ వర్గాలలో చాలా ఆందోళన కలిగిస్తున్నది.

శాంతి భద్రతలకు అవసరమైన దానికన్న అధికంగా పోర్చుగీసు వలసలలోకి పటాలాలు దిగుతున్నాయి.

[illegible] జనాభాను మించని గోవాలో ఇప్పుడు 220 మంది యూరోపియన్, నీగ్రో సైనికులదిగి సంచారం చేస్తున్నారు. మొన్న 26 వ తేదీన 61 మంది పోర్చుగీసు యూరోపియన్లు మార్మగోవాలో దిగారు. మొత్తంమీద ఈ చిన్న ద్వీపం గోవాలో ఇంతమంది సైనికులని చూస్తే ఇది కేవలం సైనిక శిబిరం అనిపిస్తున్నది.

[illegible] ముందుముందు ఎన్నో [illegible] కలుగవచ్చునని ఇక్కడి ఆందోళన చెందుతున్నారు.

గోవా [illegible] మంత్రి [illegible] ముఖ్యమంత్రి [illegible] చర్చలు జరిపి [illegible] జూలై 1 న [illegible]

గోవాలో అరెస్టులు

గోవా స్వాతంత్ర్యోద్యమ [illegible] జూన్ 18 వ తేదీన [illegible]

[illegible]

ఖైదీలలో కొందరిని నానాహింసలూ పెడుతున్నారు. వీళ్లెవరిపైనా విచారణలు జరగలేదు. వీళ్ళలోఅత్యధిక సంఖ్యాకులని కేవలం ఆరోపణ లేకుండా, అనుమానంపై అరెస్టుచేశారట. మొత్తానికి, గోవా ఉద్యమాన్ని సమూలంగా నిర్మూలించే ఉద్దేశ్యంతో గోవా అధికారులు ఇలా ప్రజలని హింసలపాల్జేసే దౌర్జన్యాలు జరుపుతున్నారని స్పష్టమౌతున్నది.

ఇండియా అధిక్షేపణ

గోవాలో చెలరేగిన ప్రభుత్వ దౌర్జన్య విధానాలపట్ల జూన్ 16 న ఇండియా తీవ్ర అధిక్షేపణ తెలిపింది.

ఈ వలసలోని పౌరులు ఇండియాతో విలీనం కావడానికి హక్కున్నదనీ, వారిపై దౌర్జన్యాలు జరపడానికి పోర్చుగీసువారికి అధికారంలేదని ఇండియాగా స్పష్టంచేసింది.

ఈ విషయాన్ని [illegible] పోర్చుగీసులు అవలంబించిన [illegible] ఇండియా ప్రభుత్వం సహించబోదని, ముందు ముందు సంభవించగల అవాంఛనీయ సర్వపరిణామాలకు పోర్చుగీసు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని ఇండియా హెచ్చరించింది.

హైదరాబాదు, జూన్ 29: [illegible] మేజర్ జనరల్ శ్రీ [illegible] [illegible] 16 మైళ్లలో [illegible] అన్నారు.

భాషారాష్ట్ర నిర్మాణంలో కీలక స్థానాన్ని ఆక్రమిస్తున్న హైదరాబాద్ భవిష్యత్తుపై ఫజల్ అలీ కమిషన్ విచారణ

— వివిధపక్షాల అభిప్రాయ సేకరణ

హైదరాబాద్, జూన్ 29: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ భవిష్యత్తులో కీలకస్థానాన్ని కలిగిఉన్న హైదరాబాదు భవిష్యత్తును గురించి ప్రముఖ కాంగ్రెసువాదుల, కమ్యూనిస్టుల, తదితరపక్షాల అభిప్రాయాలను ఇవాళ ఫజల్ అలీ కమిషన్ తెలుసుకొన్నది.

విశాలాంధ్ర, రెండు తెలుగురాష్ట్రాలు కోరేవారి అభిప్రాయాలనూ, మరాట్వాడా, కర్ణాటకప్రాంతాల భవిష్యత్తును గురించి ఆ ప్రాంతీయ ప్రముఖకాంగ్రెసు వాదుల అభిప్రాయాలను ఇవాళ విన్నారు

ప్రదేశ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, విశాలాంధ్ర మహాసభ, ప్రముఖపౌరులు, నివేదికలు సమర్పించారు. కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రవిభజనను కోరగా, కొంతమంది ప్రముఖ పౌరులు యథాతథంగానే రాష్ట్రం ఉండాలని వాదించారు.

దేశంలోని అన్ని తెలుగుప్రాంతాలను రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పరచాలని ప్రదేశకాంగ్రెసులోని తెలంగాణా ప్రతినిధులలో ఎక్కువమంది కోరారు. విశాలాంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీలు కోట్ల తెలుగు ప్రజలకు హైదరాబాదు రాజధానిగా ఏకైక తెలుగురాష్ట్రం ఏర్పరచాలన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు విషయంలో ప్రజాసోషలిస్టుపార్టీలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి: ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు రాష్ట్రాన్ని విడకొట్టి, మూడు భాషాప్రాంతాలను ఆనుకొనిఉన్న మూడు భాషారాష్ట్రాలతో కలపాలన్నారు. మాజీ అధ్యక్షుడు మహాదేవ్ సింగ్ గారు రెండు తెలుగురాష్ట్రాలు ఏర్పడాలని వాదించారు.

డా॥ కె. ఎస్. వాఘ్మారే గారి నాయకత్వాన కొందరు ప్రముఖ పౌరులు హైదరాబాదు రాష్ట్రాన్ని యథాతథంగా ఉంచాలన్నారు.

హైదరాబాదునుంచి మా విలేఖరి ఇంకో ఇలా వ్రాస్తున్నాడు.

హైదరాబాద్ ప్రదేశకాంగ్రెసు నిర్ణయించిన దాదాపు 20 మంది కమిషన్‌ను కలుసుకున్నారు. ఇందులో అధ్యక్షుడు కె. వి. రంగారెడ్డి, కార్యదర్శులు మల్లప్పకొల్లూరు, బాబాసాహెబ్ సవనీకర్, హైదరాబాదు మంత్రులు, డిప్యూటీమంత్రులుఉన్నారు. ప్రదేశకాంగ్రెసు విధానాన్ని, అభిప్రాయాలను వారువివరించినట్లు భావించబడుతోంది. ప్రదేశకాం॥ హైదరాబాద్‌ను విడకొట్టాలని ఒక నివేదికనూ, మూడు భాషాప్రాంతాల ప్రతినిధుల అభిప్రాయాలతో మరొక అనుబంధ నివేదికను సమర్పించినవిషయం విదితమే, మరాట్వాడా ప్రతినిధులు బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రను ఏర్పాటు చేయాలనీ, కర్ణాటక ప్రాంతాలవారు కొన్నిరకుణలతో ఐక్యకర్ణాటకలో తమ జిల్లాలు చేర్చాలనీ, రెండు కర్ణాటక రాష్ట్రాల తీర్మానంజరిగే పక్షంలో అప్పుడు తమ అభిప్రాయాలు వ్యక్తీకరించే హక్కును కలిగి ఉంటామని వివరించినట్లు భావిస్తున్నారు.

తెలంగాణా భవిష్యత్తు

ప్రదేశకాంగ్రెసులోని తెలంగాణా ప్రతినిధులు కొందరు రెండు తెలుగురాష్ట్రాలు కావాలనీ, మరికొందరు ఏకైక తెలుగురాష్ట్రం ఏర్పడాలనీ అభిప్రాయాలను వ్యక్తపరిచారట.

హైదరాబాద్ విభజనను వ్యతిరేకించేవారు అధికార కాంగ్రెసురాయబారవర్గంలో చేర్చుకోబడలేదనీ, ప్రదేశ కాంగ్రెసు విధానానికి విరుద్ధంగావుండే వారికి అవకాశంలేదనీ ప్రదేశ కాంగ్రెసు ప్రతినిధి ఒకరు మావిలేఖరితో అన్నారు. అయితే, రెండు తెలుగురాష్ట్రాలు, లేదా ఒకే తెలుగు రాష్ట్రం ఏర్పడాలన్న వారిని చేర్చుకోవటం జరిగిందనీ, ప్రదేశ కాంగ్రెసు ఉభయ పక్షాల అభిప్రాయాలు కమిషన్‌కు నివేదించ నిర్ణయించటమేదీనికి కారణమన్నారు.

శ్రీ రామానంద తీర్థ

స్వామిరామానంద తీర్థగారు అస్వస్థత కారణంగా ఇవాళ కమిషన్‌ను కలవలేదు. కొద్ది రోజులలో కలుస్తారని భావించబడుతోంది. హైదరాబాద్ రాష్ట్రాన్ని విడకొట్టి, హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర, సంయుక్త కర్ణాటక, బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రలను నిర్మించాలని ఇదివరకే నివేదికను వారు సమర్పించారు.

కమ్యూనిస్టు పార్టీ

తెలంగాణా కమ్యూనిస్టు పార్టీ తరఫున బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, చంద్ర రాజేశ్వరరావు గారలు ఇవాళ కమిషన్‌ను కలుసుకున్నారు. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర సంయుక్త మహారాష్ట్ర, ఐక్య కర్ణాటక రాష్ట్రాలను నిర్మించాలని అభ్యర్థించారు. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలను ఒక ప్రత్యేక రాష్ట్రంగా రూపొందించడం ఇష్టమైన పనికాదనీ, నగరాన్ని వ్యావహారిక ప్రాంతంనుంచి విడదీయటం పొరపాటని వివరించినట్లు

తెలంగాణా ఆంధ్రమహాసభ తరఫున డాక్టరు ఎస్. ఎస్. జయసూర్య, బద్దం ఎల్లారెడ్డి, అక్బర్ హుసేన్‌లతో కూడిన మరొక రాయబారవర్గం కలుసుకున్నారు. విశాలాంధ్ర ఏర్పాటు కావాలని ఇదివరకే తెలంగాణా ఆంధ్ర మహాసభ నివేదిక సమర్పించింది. రెండు తెలుగురాష్ట్రాల నిర్మాణం ప్రజాశ్రేయస్సుకు దోహదం చెయ్యదని వారు ఇవాళ కమిషన్‌కు తెలియచెప్పారు.

విశాలాంధ్ర నిర్మాణాన్ని వాంఛించే పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటు కమిషన్‌ను జూలై 1 వ తేదీన కలుసుంది.

ప్రదేశకాంగ్రెసు ప్రతినిధులు

ప్రదేశకాంగ్రెసు తెలంగాణా ప్రతినిధులలో కె. వి. రంగా రెడ్డి, వి. రామస్వామి, హెచ్. వి. పోద్దార్, బి. వి. గురుమూర్తి, జనార్దన్ రెడ్డి, వి. కె, రామ్ రెడ్డి, జె. వి. నర్సింగ్ రావు, కె. ఎస్. గుప్త, వాసుదేవ్ నాయక్ గారలు ఉన్నారు. మరాట్వాడా కాంగ్రెసు ప్రతినిధులలో జీవసింగ్ చౌహాన్, భగవంత్ రావ్ గాఢే, బాబాసాహెబ్ పరశేకర్ గారలు అన్నారు. కర్ణాటక ప్రతినిధులలో మల్లప్ప కొల్లూరు, డాక్టరు జి. ఎస్. మేల్ కోటే, అన్నారావ్ జనార్దనరావ్ దేశాయ్, శ్రీనివాస్ రావ్ ఎక్లూలికర్ గారలు ఉన్నారు.

ప్రజారోగ్యశాఖ మంత్రి ఒక దీర్ఘ నివేదికను కమిషన్‌కు సమర్పిస్తారు. దానిలోని వివరాలు ఇంతవరకూ తెలియలేదు.

చెప్పబడుతోంది. ఇక, హైదరాబాదు రాష్ట్రాన్ని ఇలానే ఉంచటంవల్ల దేశ భద్రతకూ, సమైక్యతకూ ప్రమాదం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

విశాలాంధ్ర మహాసభ

విశాలాంధ్ర మహాసభ తరఫున అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావు, బి. వి. సుబ్బారాయుడు, దేవులపల్లి రామానుజరావు గారలు ఇవాళ కమిషన్‌వద్దకు రాయబారంవెళ్ళారు. హైదరాబాద్‌ను విడకొట్టి, హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రను నిర్మించాలని తెలియజేసినట్లు చెప్పబడుతోంది. (విశాలాంధ్ర మహాసభ తరఫున సమర్పించబడే అనుబంధ నివేదికాంశాలను నిన్న ఆంధ్రపత్రిక ప్రచురించింది.)

ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమాలకు 34 లక్షలు

వచ్చే యేటికి కేంద్రప్రభుత్వంచే ఆంధ్రప్రభుత్వానికి మంజూరు

కర్నూలు, జూన్ 30: ఆంధ్రలో 1954-55 వ సంవత్సరంలో స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపడానికిగాను భారత ప్రభుత్వం ముప్పయినాలుగు లక్షల రూపాయిలను మంజూరు చేసింది. ఈ గ్రాంటుతో అమలుజరిపే ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమాలకు గాను స్థానిక సంస్థలూ, ప్రజలూ కనీసం మరి ఇంతసొమ్ము అయినా సమకూర్చుకోవలసివుంటుంది.

ఆయా ప్రాంతాలలో అమలుజరపదగు ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమ ప్రణాళికలను పంపించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం జిల్లాకలెక్టర్లను కోరింది.

రాష్ట్రంలోని మొత్తం పదకొండు జిల్లాలలోనూ కిందటి సంవత్సరం 243 ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుపబడినవి. వాటికిగాను 27,57,380 రూపాయలు ఖర్చుయినట్లు అంచనా వేయబడింది. భారత ప్రభుత్వం కిందటి సంవత్సరం 14,75,000 రూపాయిలు యిచ్చింది. ఈ ప్రణాళికలకు కావలసిన డబ్బును కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు నుంచి కొంత, ప్రజల విరాళం నుంచి మరికొంత సమకూర్చారు. పాఠశాలల భవనాల నిర్మాణం, రోడ్లనిర్మాణం, బావులనిర్మాణం, హరిజనులకు నివాస గృహాలు, వ్యవసాయోత్పత్తులను నిలవచెయ్యడానికి గిడ్డంగుల నిర్మాణం, ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రాల నిర్మాణం, మొదలయినవి ఈ ప్రణాళికలలో వున్నవి. వీటిలో కొన్ని పూర్తయినవి. మరికొన్ని వివిధ దశలలో వున్నవి.

కిందటేడు ఇచ్చిన గ్రాంటులో విద్యార్థుల కొంపుల ఖర్చులు కూడా వున్నవి. ఈయేడు విద్యార్థుల కొంపులకుగాను కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖవారు ప్రత్యేకంగా గ్రాంటు ఇస్తారు.

కిందటి సంవత్సరం వివిధ జిల్లాలలో అమలు జరిగిన కార్యక్రమాల వివరాలు ఇవి.

జిల్లా	పనులు	గ్రాంటు		మొత్తం ఖర్చు
(1) శ్రీకాకుళం	24	1,52,800	రూ.	3,09,820రూ
(2) విశాఖపట్టణం	27	1,49,100	రూ.	25,4080 రూ
(3) తూర్పుగోదావరి	29	1,72,600	రూ.	3,17,160 రూ
(4) పశ్చిమగోదావరి	15	1,22,100	రూ.	248960 రూ
(5) కృష్ణా	27	1,27,900	రూ.	255500 రూ
(6) గుంటూరు	24	1,62,420	రూ.	356900 రూ
(7) నెల్లూరు	18	1,23,100	రూ.	274420 రూ
(8) చిత్తూరు	33	1,50,000	రూ.	2,62,260 రూ
(9) కడప	12	81,600	రూ.	143000 రూ
(10) అనంతపురం	22	1,09,780	రూ.	150000 రూ
(11) కర్నూలు	12	92000	రూ.	152000 రూ

రైళ్ళ రాకపోకలు [1954 ఏప్రిల్ 1 నుండి]

సెంట్రల్

	బయల్దేరే వేళ	వచ్చే వేళ
కలకత్తా మెయిలు	రా. 8-20	ఉ.7-0
గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉ.9-15	సా.5-25
మదరాసు విజయవాడప్యాసింజరు	ఉ.7-5	రా.8-35
పూరీ ప్యాసింజరు	రా.7-0	ఉ. 9-0
విశాఖ పార్సెల్ ప్యాసింజరు (3 వ తరగతి)	రా.10-45	ఉ.5-5
బొంబై మెయిలు	రా.9-0	ఉ.6-5
బొంబై ఎక్స్‌ప్రెస్	ఉ.7-30	రా.7-10
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9-5	సా. 8-10
రేణిగుంట ప్యాసింజరు	సా. 5-30	ఉ. 9-48
డిటో		రా. 9-0
ఆరక్కోణం ప్యాసింజరు		సా. 8-47
" "	ఉ. 7-55	ఉ. 6-55
" "	మ. 2-5	సా. 4-25
" "	రా. 9-35	రా. 7-50
బెంగుళూరు మెయిలు	రా.8-45	ఉ.6-25
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	ను.12-35	ను.8-5
బెంగుళూరుప్యాసింజరు	ఉ.6-10	రా.8-10
బెంగుళూరుప్యాసింజరు	రా.9-5	ఉ.5-40
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	సా.6-5	ఉ.8-2
మంగుళూరుఎక్స్‌ప్రెస్	రా.7-45	ఉ.7-20
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.8-15	ఉ.7-10

జనతా ఎక్స్‌ప్రెస్ (3వతరగతిమాత్రం) మదరాసు బొంబైలమధ్య సెంట్రల్ నుండి గురువారం మధ్యాహ్నం 1-45 బయల్దేరుతుంది. సోమవారం 3-20రాక

ఇటార్సి పాట్నాలు జనతా ఎక్స్‌ప్రెస్ వారానికి రెండుసార్లు సోమ గురువారాలలో ఉ.ప 11-10 గం. బయల్దేరుతుంది. బుధ శని వారాలలో ఉ. 10-25 గంటలకు రాక.

కొత్తగూడెం గనుల్లో దుశ్చర్యలు

కంపెనీ ఉద్యోగి ప్రకటన

కొత్తగూడెం, జూన్ 25: సింగరేణి బొగ్గుగనుల కంపెనీ డిప్యూటీ జెనరల్ మేనేజర్ ఇలా తెలియజేస్తున్నారు:

"గత కొలదినెలలుగా కొత్తగూడెం బొగ్గుగనులలో ఎవరో దుండగులు ఉత్పత్తి కుంటుపడేట్లుగా విధ్వంసక చర్యలు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ నెల 24 వ తేదీన 5 వ నెంబరు బొగ్గు బావి సిగ్నలు పోస్టును పాడుచేసారు. 5 గంటలపాటు పని కుంటుపడింది. మరల ఏప్రిల్ 25 వ తేదీరాత్రి ఒక పెద్ద బెల్టును ఎవరో 8 అడుగుల మేరకు కోసివేసారు. దానితో కొంతకాలంపాటు పని ఆగిపోయింది.

"ఇటువంటిపనులెవ్వరికీ పేరుప్రతిష్ఠలు తెచ్చేవి కావు సరికదా, అందుమూలంగా ఆఖరికి నష్టపోయేది కార్మికులేతప్ప మరెవ్వరూకాదని, సర్వసాధారణంగా యాజమాన్యం భావిస్తున్నది.

"ఈ విధ్వంసక చర్యల్లో అతిప్రమాదకరమైన ఒక చర్య మొన్న జూన్ 18 వ తేదీన బయటపడింది. కార్మికులను బావిలోనికి దింపడానికి, బావినుండి పైకితీసుకొనిరావడానికి బర్డ్ పిట్ అనే ఒక గనిలో ఉయ్యాలవంటి విద్యుచ్ఛక్తి తొట్టి ఒకటి ఉన్నది. ఆ ఉయ్యాలకున్న గొలుసు ఎవరో దుండగులు 5/16 అంగుళం మేరకు కొట్టి పాడుజేసారు. అదృష్టవశాత్తు అది సకాలంలో కనిపెట్టబడి కొత్త గొలుసులు వేయబడ్డాయిగాని లేకపోతే కొన్ని ప్రాణాలు బలిగొనే పెద్ద ప్రమాదం జరిగిఉండేది. ఇట్టి విధ్వంసక చర్యలకు పూనుకొంటున్న దుండగులను పట్టుకోడంలో సహృదయులైన కొత్తగూడెం పౌరులూ, కార్మికులూ తోడ్పడాలని మేనేజిమెంటువారు అభ్యర్థించారు. పోలీసులు ఈ విషయము దర్యాప్తుచేస్తున్నారు."

పక్రాబాద్‌కు కాందిశీక కుటుంబాల వలస

ప్రభుత్వ సదుపాయాలు

హైద్రాబాదు, జూన్ 28: పరీబాబాద్ నుంచి 45 కాందిశీక కుటుంబాలు నిజామాబాద్‌లోని పక్రాబాద్‌కు వచ్చారని అధికార వర్గాలద్వారా ఇవాళ ఇక్కడ తెలియవచ్చింది.

వసతి గృహాల నిర్మాణానికి టింబరును ప్రభుత్వం సరఫరా చేసింది. వారికి కావలసిన కలపను ఉచితంగా ఇమ్మని ఫారెస్టుశాఖ ఆదేశించబడింది. ఆ జిల్లాలో వారు స్థిరనివాస మేర్పరచుకోటానికి పునరావాసశాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

హైద్రాబాదు భూసార రక్షణప్రణాళిక

హైద్రాబాదు, జూన్ 28: రాష్ట్రమంతటా భూసార సంరక్షణకు ఉద్దేశించబడిన ప్రణాళికను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చనిమిత్తం హైద్రాబాద్ ప్రభుత్వం పంపిందని ఇవాళ ఇక్కడ చెప్పబడుతోంది. ఈ ప్రణాళికకు ఒకకోటి 68 లక్షలు అంచనా వేయబడింది. (స్వ. వి.)

అజంజాహీ మిల్లు కార్మికుల ఘర్షణ

పదిమందికి గాయాలు: 12 మంది అరెస్టు

హైద్రాబాదు జూన్ 29: వరంగల్ అజంజాహీ మిల్సులో నిన్న కార్మికులమధ్య జరిగిన ఘర్షణ ఫలితంగా పదిమంది కార్మికులు గాయపడ్డట్లు ఇక్కడ హైద్రాబాదురాష్ట్ర మజ్దూర్ సంఘానికి చేరిన వార్తలవల్ల తెలుస్తోంది. సోషలిస్టు ప్రతినిధి కార్మికుల సంఘానికి ఇటీవల ఎన్నుకోబడిన తర్వాత కమ్యూనిస్టు, సోషలిస్టుల సంబంధాలు చెడినట్లు, కమ్యూనిస్టులు తీవ్ర చర్యలకు పూనుకున్నారని సోషలిస్టులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఒకడజను మంది కార్మికులు ఈ సందర్భంగా అరెస్టు చేయబడ్డారు. (స్వ. వి.)

హైద్రాబాద్ చక్కెర పరిశ్రమ కార్మికులు

వేతనాలబోర్డు సిఫార్సు

హైద్రాబాదు, జూన్ 29: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన చక్కెర పరిశ్రమ కార్మికుల వేతనాల నిర్ణాయక సంఘం ఈ క్రింది విధంగా కార్మికుల జీతాల హెచ్చింపుకు సిఫార్సు చేయటానికి నిర్ణయించినట్లు భావించబడుతోంది. సాధారణ కార్మికుని జీతం నెలకు రూ. 30/-లు, ప్రస్తుతం రూ. 20/-లు, కొంత ప్రజ్ఞగలవారికి నెలకు రూ. 40/-లు, ప్రస్తుతం రు. 30/-లు, నిపుణులైన పనివారలకు నెలకు రూ. 50/-లు, ప్రస్తుతం రూ. 45/-లు, గుమాస్తాలకు నెలకు రూ. 60/లు, ప్రస్తుతం రూ. 45/-లు.

బాపూజీ పటం ఎన్నికల ప్రచారానికి వాడరాదు

సికింద్రాబాద్, జూన్ 29: మహాత్మాగాంధి బొమ్మను ప్రచారసాధనాలైన పోస్టరులలో, ఎన్నికల కరపత్రాలలో ఉపయోగించరాదని దేశంలోని అన్ని కాంగ్రెసు సంఘాలకు సలహా ఇవ్వబడింది.

అఖిలభారత కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి బల్వంత్ రాయ్ మెహతా ఒక సర్క్యులర్‌లో అన్ని ప్రదేశ కాంగ్రెసు సంఘాలకు ఈ హెచ్చరిక చేశారు.

మధ్యప్రదేశ్‌లోని భాండా పార్లమెంటు నియోజకవర్గ ఉపఎన్నికలలో గాంధిజీ బొమ్మతో ఒక పోస్టర్ వాడబడిందనీ, ఎన్నికప్రచారంలో గాంధిజీ బొమ్మ వాడటంపట్ల కొంతమంది ఆక్షేపణను తెలియజేశారనీ పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో గాంధిజీ పేరును వాడుకోవటం సముచితమైన పనికాదని కాంగ్రెసు అభిప్రాయపడుతోందని మెహతా వివరించారు.

డెహరాడూన్‌లో ప్రపంచ అటవికసభ

హైద్రాబాద్‌కు విదేశీ ప్రతినిధుల రాక

హైద్రాబాదు, జూన్ 28: ప్రపంచ అడవుల మహాసభ డెహరాడూన్‌లో డిసెంబరు 11 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకూ జరుగుతుంది. ఈ మహాసభకు హాజరయే విదేశీ ప్రతినిధుల విహారాన్ని హైద్రాబాద్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. డిసెంబరు 5 నుంచి 8 వరకూ ఈ విహారం ఏర్పాటు చేయబడుతుంది. భూసార సంరక్షణ దృష్ట్యా అడవులలో జరిగిన కృషిని వారు చూస్తారు.

తెలుగు, హిందీ కావ్యాల తర్జుమా

ఆంధ్ర హిందీప్రచార సంఘ నిర్మాణం

హైద్రాబాద్, జూన్ 29: హైద్రాబాదు హిందీప్రచార్ సభవారు ఆంధ్రలో హిందీప్రచారానికి ఆంధ్రలోని ప్రముఖపండితుల, వ్యక్తులలో ఒక సంస్థను నెలకొల్పారు.

ఈ సంఘానికి బెజవాడ గోపాలరెడ్డి గారు అధ్యక్షులు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు హిందీశాఖాధిపతి జి. సుందర రెడ్డిగారు కార్యదర్శి.

తెలుగు మహాకావ్యాలను హిందీలోకి, హిందీలోని మహాకావ్యాలను తెలుగులోకి సంఘసభ్యులు అనువదించవలసిఉంటుంది.

ఈ సంఘ తొలిసమావేశం విజయవాడలో జూలై 13 వ తేదీన జరుగుతుంది.

ఇండియాలోని చైనా రాయబారి చైనా ప్రధాని రాక సందర్భంగా 26 వ తేదీన చేసిన విందులో ప్రధాన మంత్రి నెహ్రూ, చైనా ప్రధాని చౌఎన్‌లై, ఇందిరాగాంధి, కె. ఎన్. కట్జూ ప్రభృతులు పాల్గొన్నప్పటి దృశ్యం.

ఇండియాలోని చైనా రాయబారి తన ప్రధాని రాక సందర్భంగా ఈ నెల 26 వ తేదీన ఇచ్చిన విందులో చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రధాన మంత్రి నెహ్రూకు సిగరెట్టు అంటించటంలో తోడ్పడుతున్న దృశ్యం.

చైనా ప్రధాని చౌఎన్‌లై వీడ్కోలు సందర్భంలో తమను కలుసుకొనివచ్చినప్పుడు జూన్ 27 వ తేదీన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జ్ఞాపకచిహ్నాన్ని సమర్పించినప్పటి దృశ్యం.

170 వేలు బాకీ

నిజామ్ జ్యేష్ఠపుత్రునిపై బట్టలకంపెనీ దావా

సికింద్రాబాదు, జూన్ 29: హైద్రాబాదు రాజ్‌ప్రముఖ్ నిజామ్ పెద్దకుమారుడు శ్రీ నవాబ్ అజమ్‌జా బహదూర్ మీద హైద్రాబాదులోని ఒక బట్టలవ్యాపార కంపెనీ రు. 1,70,000 లకు తెచ్చిన సివిల్‌దావా నగర సివిల్‌కోర్టు ప్రధానన్యాయమూర్తి ముందుకు 24 వ తేదీన వచ్చింది. జూలై 8 వ తేదీని వాయిదావేశారు. ఏళ్లతరబడిగా చెల్లించబడని బిల్లు బాబాతు సొమ్మును ఈదావా ఉద్దేశించబడింది. (యు పి. ఐ.)

అటవికశాఖల స్థాయి సంఘ సమావేశం

హైద్రాబాదు, జూన్ 28: కేంద్ర అడవులసంఘ స్థాయిసంఘ సమావేశం పూనాలో ఆగస్టులో జరుగుతుంది. వివిధరాష్ట్రాలు ఎదుర్కొంటున్న భూసార సంరక్షణ సమస్యలను చర్చిస్తారు. హైద్రాబాద్ ఫారెస్టు చీఫ్ కన్సర్వేటరు శ్రీ డి. రాయ్ హైద్రాబాద్ ప్రభుత్వకృషిని గురించి ఆ సమావేశంలో వివరిస్తారని భావించబడుతోంది. ఈ విషయంలో హైద్రాబాద్ భారతప్రభుత్వ ముప్పటి కలను అందుకొన్నదని చెప్పబడుతోంది.

ఎస్టేట్లరద్దు విచారణ సంఘం

విజయనగరం, జూన్ 27: ఎస్టేట్ల రద్దు విచారణసంఘం జూలై నెలలో యీదిగువ కార్యక్రమం ప్రకారం విచారణ జరుపుతారు. 6,7,17,23 తేదీల విజయనగరంలో, 8 నుండి 9 వరకు విలూరు 13,14, శ్రీకాకుళం 20, 21 కాకినాడ, 26 నుండి 31 వరకూ మద్రాసు పట్నం.

దేశంలో ప్రాతిపదిక విద్యావిధానం

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో సంభవమట

సేవాగ్రాం, జూన్ 28: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద దేశంలో పూర్తిగా బేసిక్ విద్యావిధానం అమలు జరపబడవచ్చునని కేంద్రఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ యీ ఉదయం హిందూస్తాని సంఘం సందర్శించిన పిదప చెప్పారు. ఈ విధానం దేశమంతటా అమలు జరపాలని ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాని తగిన కార్యకర్తలు, నిధులు లేక కొన్ని రాష్ట్రాలకు ఇబ్బంది కల్గుతున్నదని కూడ అన్నారు.

వ్యవసాయ పరికరాల తయారీకి శిక్షణ

వర్క్‌షాపులు నెలకొల్పాలని ప్రభుత్వ నిర్ణయం

నాగపూరు, జూన్ 28. వ్యవసాయ పరికరాలు, తదితర గ్రామీణ చేతివృత్తులలో తర్ఫీదు ఇచ్చేందుకుగాను విస్తృతం చేయబడిన 20 శిక్షణ కేంద్రాల్లో వర్క్‌షాపులు నెలకొల్పాలని భారతప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

వర్క్‌షాపులు 17 రాష్ట్రాలలోని శిక్షణ కేంద్రాలలో ప్రారంభించబడి వారి సహాయంతో స్థాపించబడతాయి. వడ్రంగి, కమ్మరి పనులు మున్నగువాటిల్లో 12 నెలలు శిక్షణ ఇవ్వబడుతుంది.

భారతీయుల రిజిస్ట్రేషన్

పదేళ్లకు పరిమితంచేస్తూ సింహళప్రభుత్వ నిర్ణయం

కొలంబో, జూన్ 28: భారతీయ పౌరులుగా రిజిస్టరు చేసుకోబడిన వారికి ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పరచటం 10 సం||లకు పరిమితం చేయాలని సింహళప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం పార్లమెంటులోవున్న రాజ్యాంగ సూచనలలో యీ ప్రస్తావన కలదు.

ప్రధాని కోటెలావాలా, భారత హైకమీషనర్ సి. సి. దేశాయిగార్ల మధ్య నేడు 3 గంటలసేపు చర్చలు జరిగిన మీదట ప్రభుత్వం యీ నిర్ణయం చేసినట్లు సింహళ అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

"పదేళ్లు" అన్న విషయం రాజ్యాంగ సవరణబిల్లులో చేర్చాలని భారతదేశం కోరుతున్నది. లేకపోతే భారతీయ పౌరసత్వంగలవారికి (పరిమితం చేయనిపక్షంలో) చాలా ఇబ్బందులు కలుగజేస్తుంది.

సింహళ సంతతికి చెందిన పౌరులను రిజిస్ట్రేషన్ ద్వారా రిజర్వు చేయబడిన స్థానాలలో పోటీచేయకుండా నిషేధించే క్లాజును తొలగించాలన్న ఇండియా కోర్కెను కూడా సింహళం అంగీకరించినట్లు తెలుస్తున్నది. క్రొత్తపౌరులకు కేటాయించే స్థానాలు 4 మాత్రమే వుండాలని సింహళంపట్టు బట్టుతున్నది. భారతదేశం మాత్రం 6 స్థానాలుంచాలని కోరుతున్నది. ఇంకా ఒప్పందం కుదరలేదు. జూలై 5 వ తేదీన బిల్లులు చర్చకు రాగలవు.

క్వెట్టాకు పాక్ ప్రధాని ప్రయాణం

కరాచీ, జూన్ 29: పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ నేటి ఉదయం క్వెట్టాకు బయలుదేరారు. యీయన అక్కడ రెండురోజులు ఉంటారు.

పదభ్రష్టుడయిన తూర్పుపాకిస్తాన్ ముఖ్యమంత్రి ఫజ్లుల్‌హక్ దేశద్రోహ నేరానికి విచారింపబడతారా అని అడగ్గా, "కావచ్చు. అయినా కొంచం ఆగి చూడరాదూ" అని ఆయన అన్నారు.

అఖిలభారత మధ్య కార్యదర్శి ప్రకటన

బెంగుళూరు, జూన్ 25: అఖిల భారత మధ్య మహామండలి ప్రధాన కార్యదర్శి డి. హెచ్. కృష్ణారావుగారు యీ నెల 5 వ తేదీన హిందూపురం, 6 వ తేదీన అనంతపురం, 7 తేదీన బళ్ళారి, 8 తేదీన హాస్పేట, 9 తేదీన కర్నూలు, 10 తేదీన హైద్రాబాదు, 13 విజయవాడలు సందర్శిస్తారు.

మలేరియా వ్యాధి నివారణ కేంద్రాలు

మదనపల్లె, వాయల్పాడులలో నెలకొల్పే సూచనలు

మదనపల్లె, జూన్ 28: జాతీయ మలేరియా కంట్రోలుస్కీము (ఎక్స్‌టెన్షన్‌స్కీము) క్రింద వాయల్పాడు, మదనపల్లెలలో శాశ్వత మలేరియా వ్యాధి నివారణకేంద్రాలు నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

మలేరియా నిరోధకదళం (బళ్లారి) లోని క్రిమి శాస్త్రజ్ఞుడు శ్రీ రాధాకృష్ణన్ నేడిక్కడికి వచ్చారు. వీరు మదనపల్లె తాలూకాలో పరిస్థితి విచారించి నివేదిక సమర్పిస్తారు.

భీమవరానికి ప్రజారోగ్య శాఖాధికారి రాక

భీమవరం, జూన్ 26: ప్రజారోగ్యశాఖ డిప్యుటీ డైరెక్టరు శ్రీ ఆర్. పాండురంగగారు నిన్న యిక్కడికి వచ్చి స్థానిక శిశుసంరక్షణ కేంద్రాలను, కొన్ని బిల్లులను సందర్శించారు.

రాష్ట్ర పంచాయతీ యూనియన్

నూత్న కార్యవర్గం ఎన్నిక: నియమావళి ఆమోదం

రాజమండ్రి, జూన్ 28: నిన్న జరిగిన ఆంధ్రరాష్ట్ర పంచాయతీ యూనియన్ సర్వసభ్యసమావేశంలో నియమావళి ఆమోదం, శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు అధ్యక్షులుగా నూత్న కార్యవర్గం ఎన్నిక జరిగినవి.

ఈ సమావేశానికి 11 జిల్లాలనుంచి సుమారు 500మంది ప్రతినిధులు వచ్చారు. వచ్చినవారిలో శ్రీకాకుళం జిల్లా: శ్రీ యిసపల్లి వెంకటనరసింహమూర్తి (అడ్వొకేటు-రాజాం), శ్రీ రంగనాథపట్నాయక్ (వీరఘట్టం) విశాఖజిల్లా: శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజు (చోడవరం), శ్రీ పూసపాటి వెంకటకృష్ణంరాజు (జెంకాడ), శ్రీ కొమ్మూరి అప్పడుదొర (భోగాపురం),- తూ. గోదావరి: శ్రీ వల్లూరి వసపరామన్న (మండపేట), శ్రీ వడ్డిముత్యాలరావు (నరేంద్రపురం), శ్రీ బాలదేవు గోపాలకృష్ణ (పిఠాపురం), శ్రీ పోలిశెట్టి గంగన్నసాయుడు, శ్రీ సున్న వసంతం: ప. గోదావరి, శ్రీ జవ్వాజి లక్ష్మయ్యనాయుడు (పెనుగొండ), శ్రీ భూపతిరాజు లక్ష్మీనర్సరాజు (జిన్నూరు) కృష్ణాజిల్లా, డాక్టర్ ఇ. రంగారావు (ఉయ్యూరు), శ్రీ సి. సుబ్బరామశాస్త్రి (రాయపురం), గుంటూరుజిల్లా: శ్రీ జి. నాగిరెడ్డి (నడికూడి), శ్రీయుతులు దర్శి లక్ష్మయ్య, కర్ణం రంగారావు, పులుపుల వెంకటశివయ్యగార్లు నెల్లూరు శ్రీ జొన్న కోటయ్య, శ్రీ ఈదల వెంకురెడ్డి అనంతపురం, శ్రీ జి. హనుమంతయ్య (రొద్దం), శ్రీ పి. లక్ష్మన్న (బుక్కరాయసంద్రం)-కడప: శ్రీ పటి. వీరారెడ్డి (చెన్నూరు), శ్రీ వి నరసింహారెడ్డి (వలసపల్లి), శ్రీ యం. సి. అంజనేయులు (రాజంపేట)—కర్నూలు: శ్రీ యన్. సుబ్రహ్మణ్యగార్లు వున్నారు.

సభా ప్రారంభం సవ్యంగానే గడిచిపోయింది. యూనియన్ యొక్క సవరించబడిన నిబంధనలు ఆమోదము నిమిత్తము వచ్చినప్పుడు 18 వ సూత్రము వరకూ సవ్యంగా ఆమోదింపబడినవి. అక్కడనుంచి ప్రతి సూత్రానికీ వ్యాఖ్యలూ-ఉపన్యాసాలు హెచ్చు కావటం మొదలయింది. చర్చలయొక్క తీవ్రత- శ్రీ జి. నాగిరెడ్డి, శ్రీ కరణం రంగారావు, శ్రీ నరసింహదేవర సత్యనారాయణగార్ల వాద ప్రతివాదముల ధోరణి పోలుబయట వున్నవారికి హాలులో కలాభా జరుగుతోందా అనిపించింది. నిబంధనల చర్చఅయి కార్యవర్గ అధ్యక్ష ఎన్నికదశలో రక్షకభటులనూ- రక్షకభటోద్యోగులనూ వేదిక వద్దకూ వేదికమీదకూ తీసుకువచ్చింది. దానితో శ్రీ కరణం రంగారావు శ్రీ నాగిరెడ్డివారి అనుయాయులూ పౌనుభూతి పరులూ సుమారు 200 మంది సభనుంచి అసమ్మతి తెల్పుతూ వెళ్లిపోయారు.

వారు వెళ్లిపోయిన తర్వాత అధ్యక్ష ఎన్నిక బాలటుపత్రములు పెట్టెలో వేయుటలోనూ, దరిమిలానూ కూడ అనేకసార్లు శ్రీ యస్. కృష్ణస్వామి (ఆంధ్రదేశ సహకార యూనియన్ మేనేజరు) రక్షకభటుల రాకను అపార్థం చేసుకోవద్దనీ, అందుకు భయపడవద్దనీ దూరశ్రవణ యంత్రంద్వారా హెచ్చరించారు. అయినా కొందరు ప్రతినిధులు వెళ్లిపోయారు.

తుదకు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారికి 598 వోట్లురాగా వారధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. వారికి పోటీగా నిలుపబడ్డ శ్రీ నాగిరెడ్డిగారికి 14 వోట్లు శ్రీ వసంతంగారికి 10 వోట్లు వచ్చాయి!

ఉపాధ్యక్షులుగా శ్రీ వై. వి. నరసింహమూర్తి (రాజాం- శ్రీకాకుళం జిల్లా), శ్రీ పి. టి. వీరారెడ్డి (చెన్నూరు- కడపజిల్లా)గారలు ఎన్నికైనారు. శ్రీ వడ్డి ముత్యాలరావు (నరేంద్రపురం-రాజమండ్రి తాలూకా) ప్రధాన కార్యదర్శిగా పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు.

శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజు (చోడవరం-విశాఖ) 180 వోట్లతోనూ, శ్రీ పి. లక్ష్మన్న (బుక్కరాయసముద్రం-అనంతపురం) 166 వోట్లతోనూ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైనారు. వారితో పోటీచేసిన శ్రీ యం. సి. అంజనేయులుగారికి 100 వోట్లూ, శ్రీ పురుషోత్తం (నెల్లూరు) గారికి 90 వోట్లూ వచ్చాయి.

పాలకవర్గానికి ప్రతి జిల్లానుండి అయిదుగురు సభ్యులు ఎన్నుకోబడ్డారు. శ్రీ అయ్యగారి సుబ్బారావు, శ్రీ పోలిశెట్టి గంగన్న నాయుడు, శ్రీ దాకంటి బాలకృష్ణ, శ్రీ వల్లూరి వసపరామన్న, శ్రీ తాడికొండ వెంకటరావు తూర్పుగోదావరి ప్రతినిధులు.

సంఘ పత్రికకు సంపాదకుని ఎన్నిక మొదలయినవారిల ఎన్నికలు జరుగునప్పటికి రాత్రి రెండుగంటలయింది. (స్వ. వి.)

రాజమండ్రిలో కవి సన్మానము

ఈనెల 27 వ తేదీ సాయంకాలం శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసుభవనంలో కవి సార్వభౌమ బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగిన సభలో, శ్రీ ఇవటూరి సుందరనారాయణకవిగారిని రాజమండ్రి పౌరులు రు. 116 లు, దుశ్శాలువాలు యిచ్చి సన్మానించారు. కార్యదర్శి

ఈస్ట్రన్ రైల్వే

నిర్ణీత మార్గములపై

తగ్గింపు రేట్ల ప్రయాణపు టిక్కెట్లు

ఇదివరకు ప్రకటింపబడిన యాత్రా ప్రయాణ వసతుల రద్దుపరుస్తూ, దిగువ వివరింపబడిన యెనిమిది మార్గములమీదుగా ప్రయాణముచేయుటకు వీలగునట్లు II-వ, ఇంటరు, III-వ తరగతి స్టాండర్డు సర్క్యులర్ టూరు టిక్కెట్లు (నిర్ణీత మార్గములపై తగ్గింపు రేట్ల ప్రయాణపు టిక్కెట్లు) ఇప్పుడు జారీచేయబడుచున్నవి. పై యెనిమిది మార్గములలో ఇండియా లోని అనేక చారిత్రాత్మక, సాంస్కృతిక, పారిశ్రామిక కేంద్రాలు, పవిత్ర స్థలములు, ఆకర్షణీయ ప్రదేశములను, తగ్గింపు రేట్ల టిక్కెట్లతో చూడవచ్చును.

టూరు టిక్కెట్ల వివరములు

మార్గములో నున్న స్టేషనులు	మైళ్లు	తగ్గింపు రేట్లు	పెదవారికి రు. అ. పై.	చిన్నవారికి * రు. అ. పై.
రూట్ నెం. I హౌరా-ధనబాద్-పార్శ్వనాథ్-హజారిబాగ్ రోడ్డు-కోడర్మా-గయ-శిశిరాం-మొఘల్ సరాయి-వింధ్యాచల్-అలహాబాద్-ఢిల్లీ-మధుర జంక్షన్-ఆగ్రా కంటోన్మెంటు-ఆగ్రా ఫోర్టు-ఆగ్రా కంటోన్మెంటు-గ్వాలియర్-ఝాన్సీ-సాంచి-భోపాల్-ఇటార్సి-నాగపూరు-వార్ధా-బల్లార్షా-కాజీపేట-హైదరాబాదు-వాడీ-రైచూరు-బెంగుళూరు సిటీ-మైసూరు-మద్రాసు సెంట్రల్-వాల్తేరు-రాంభా-పూరీ-భువనేశ్వర్-కటక్-ఖరగ్ పూరు-హౌరా.	3,850	రెండవ	242-15-6	121-10-0
		ఇంటర్	159--3-0	79--9-6
		మూడవ	91--1-6	45--9-6
రూట్ నెం. II హౌరా-దుర్గాపూర్-అసన్‌సోల్-చిత్తరంజన్-బైద్యనాథ్ ధామ్-భక్తియార్ పూరు-పాట్నా జంక్షన్-మొగల్ సరాయ్-బనారస్ కంటోన్మెంటు-అలహాబాద్-లక్నో-మొరాదాబాద్-హరద్వార్-మొరాదాబాద్-ఢిల్లీ-మధుర జంక్షన్-ఆగ్రా కంటోన్మెంటు-ఆగ్రా ఫోర్టు-భరత్ పూర్-జైపూరు-అజ్మీర్-మార్వార్ జంక్షన్-అబూ రోడ్డు-సురేంద్రనగర్-రాజకోట-జామ్‌నగర్-ద్వారక-రాజకోట-వెతల్సార్-ధంధూకా-అహమదాబాద్-బరోడా-సూరత్-బొంబాయి సెంట్రల్-బొంబాయి వి. టి.-పూనా-హరిహర్-మైసూరు-బెంగుళూరు సిటీ-మద్రాసు సెంట్రల్-వాల్తేరు-రాంభా-పూరీ-భువనేశ్వర్-కటక్-హౌరా.	4,838	రెండవ	305-11-6	152-14-0
		ఇంటర్	200--1-6	100--1-6
		మూడవ	114--8-6	57--4-6
రూట్ నెం. III కటక్-హౌరా-ధనబాద్-పార్శ్వనాథ్-హజారిబాగ్ రోడ్డు-గయ-దెహరీ-ఆన్-సోన్-శశిరాం-మొఘల్ సరాయి-బనారస్ కంటోన్మెంటు-అలహాబాదు-లక్నో-హరిద్వార్-మొరాదాబాదు-ఢిల్లీ-ఆగ్రా కంటోన్మెంటు-ఆగ్రా ఫోర్టు-ఆగ్రా కంటోన్మెంటు-గ్వాలియర్-ఝాన్సీ-సాంచి-భోపాల్-ఉజ్జయిని-ఇండోర్-ఖాండ్వా-భూసవాల్-సూరత్-బొంబాయి సెంట్రల్-బొంబాయి వి. టి.-మన్మాడ్-ఎల్లోరా రోడ్డు-ఔరంగాబాద్-సికిందరాబాద్-వరంగల్లు-బెజవాడ-గోదావరి-రాజమండ్రి-వాల్తేరు-సింహాచలం-రాంభా-కటక్.	3,804	రెండవ	240--6-6	120--4-0
		ఇంటర్	157--6-0	78-11-0
		మూడవ	90--1-6	45--1-0
రూట్ నెం. IV పాట్నా జంక్షన్-మొగల్ సరాయి-బనారస్ కంటోన్మెంటు-అయోధ్య-లక్నో-హరిద్వార్-మొరాదాబాదు-ఢిల్లీ-మధుర జంక్షన్-ఆగ్రా కంటోన్మెంటు-ఆగ్రా ఫోర్టు [illegible] పాట్నా జంక్షన్.	2,749	రెండవ	174--1-0	87--1-0
		ఇంటర్	118-15-6	55-12-6
		మూడవ	65--4-0	32-10-0
రూట్ నెం. V పాట్నా జంక్షన్ [illegible]	1,863	రెండవ	117--7-6	58-12-0
		ఇంటర్	76-13-6	38--7-0
		మూడవ	44--0-6	22--1-0
రూట్ నెం. VI [illegible]	1,916	రెండవ	120--4-3	60--8-2
		ఇంటర్	77-13-3	38-15-3
		మూడవ	46--1-3	22--8-3
రూట్ నెం. VII రైపూరు-గోండియా-నాగ్పూరు-ఇటార్సి-భూపాల్-బీనా-ఝాన్సీ-గ్వాలియర్-ఆగ్రా కంటోన్మెంటు-మధుర జంక్షన్-ఢిల్లీ-రేవారి-అజ్మీరు-చిత్తోర్‌గర్-ఉదయపూరు-చిత్తోర్‌గర్-రట్లం-ఇండోరు-ఖాండ్వా-బొంబాయి వి. టి.-పూనా-మన్మాడ్-ఔరంగాబాద్-సికిందరాబాద్-బల్లార్ష-వార్ధా-నాగపూరు-రైపూరు.	3,234	రెండవ	203--9-0	101-13-0
		ఇంటర్	133--5-6	66-10-6
		మూడవ	76--5-0	38--3-0
రూట్ నెం. VIII హౌరా-ధనబాద్-కోడర్మ-గయ-మొగల్ సరాయి-అలహాబాదు-ఆగ్రా కంటోన్మెంటు-మధుర జంక్షన్-ఢిల్లీ-రివారి-సాదుల్పూరు-రత్నగర్-బికనీరు-మీర్టా రోడ్-జోధపూర్-మార్వార్ జంక్షన్-అజ్మీర్-చిత్తోర్‌ఘర్-నాథ్ ద్వారా-ఉదయపూర్-చిత్తోర్ గర్-రట్లాం-నగ్దా-ఉజ్జయిని-ఇండోర్-ఖాండ్వా-భూసవాల్-నాసిక్-బొంబాయి వి. టి.-పూనా-మన్మాడ్-ఎల్లోరా రోడ్-ఔరంగాబాద్-హైదరాబాదు-వాడి-రైచూరు-బెంగుళూరు సిటీ-మైసూరు-బెంగుళూరు సిటీ-జాలర్పేట-ఈరోడ్-తిరుచినాపల్లి-మన్నార్గుడి-ధనుష్కోడి-మధుర-కోడైకెనాల్ రోడ్డు-తిరుచినాపల్లి-విల్లుపురం-పాండిచ్చేరి-మద్రాసు సెంట్రల్-నెల్లూరు-బెజవాడ-సామర్లకోట-కాకినాడ పోర్టు-వాల్తేరు-సింహాచలం-రాంభా-పూరీ-హౌరా.	5,787	రెండవ	365--5-6	182-15-0
		ఇంటర్	239--6-0	119-11-6
		మూడవ	136-14-6	68--7-6

* మూడు పెద్ద వయస్సు విధించిన రేట్లు వారిలో చేసిన రేట్లు.

నెం. IV, V, VI, VII రూట్ల యాత్రా టిక్కెట్లు, ఆయా రూట్లలో ఇరుకైపుల నుండు యే స్టేషనునుండి గాని పొందవచ్చును. నెం. I రూటు యాత్రా టిక్కెట్లు, ప్రయాణము స్టేషనునుండియే గాక, ఖరగ్ పూర్, కటక్, వాల్తేరులందు కూడా తీసికొనవచ్చును. నెం. III రూటు యాత్రా టిక్కెట్లు, ప్రయాణము స్టేషను నుండియే గాక, హౌరా, బర్ద్వాన్, అసన్‌సోల్, ధనబాద్, గోమో, హజారిబాగ్ రోడ్, గయనుండి కూడా పొందవచ్చును. నెం. VIII రూటు యాత్రా టిక్కెట్లు ప్రయాణము స్టేషనునుండియే గాక, ధనబాద్, కోడర్మ, గయ, మొఘల్ సరాయిలనుండి కూడా తీసికొనవచ్చును.

యాత్రీకులచే గాని లేక యాత్రా పార్టీలచేత గాని నిర్ణయించుకొనబడిన మార్గములమీదుగా ప్రత్యేకమైన సర్క్యులర్ టూరు టిక్కెట్లుయివ్వబడును. ఈవిషయములో యాత్రికులు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఈస్టర్న్ రైల్వే, 6-కోయిలఘాట్ వీధి, కలకత్తా వారిని కలుసుకొనగోరనైనది.

టిక్కెట్లు లభింపగల కాలపరిమితి: పై టిక్కెట్లు ప్రయాణము ప్రారంభింపబడిన నాటి అర్ధరాత్రినుండి మూడునెలలకాలము అమలులో నుండగలవు.

[illegible] ముఖ్య కమర్షియల్ [illegible] చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు వద్ద కూడా లభింపగలవు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

భైరవానితిప్ప ప్రాజెక్టు

ఉప ముఖ్యమంత్రి హామీ

అనంతపురం జూన్ 28: భైరవానితిప్ప ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించే విషయంలోనూ, జోగ్ జలపాతపు విద్యుచ్ఛక్తిని, పల్లె, పట్టణప్రాంతాలకు సరఫరా చేసే విషయంలోనూ, మైసూరు ప్రభుత్వ సమ్మతి పొందుటకు శాయశక్తులాకృషి చేస్తానని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హామీ యిచ్చారు. గ్రామప్రాంతాలకు కొన్ని పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేయేర్పాట్లు జరుగుతున్నవి, ఇవి వచ్చే సంవత్సరారంభంనాటికి పూర్తి అవుతాయి. 1957 లో తుంగభద్ర ప్రాజెక్టు నుండి విద్యుచ్ఛక్తి లభించడం ప్రారంభమవుతుంది గనుక అప్పుడు తుంగభద్రవిద్యుచ్ఛక్తినే సరఫరా చేస్తారు.

శ్రీయుతులు వేమారెడ్డి, నారాయణప్ప, శాంతప్ప, పైడి లక్ష్మయ్యగారలు, ఉపముఖ్యమంత్రిని సందర్శించి, మాజీ మంత్రి కీలం పునాదిరాయి వేసిన భైరవానితిప్ప ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయించాలని, మైసూరు ప్రభుత్వం సమ్మతి లభించకపోవడం చేత పని ప్రారంభింపబడ లేదని విన్నవించారు. వీరి విన్నపానికి ఉప ముఖ్యమంత్రి పై విధంగా హామీయిచ్చారు.

తుంగభద్రబోర్డు పునర్నిర్మాణము నకు సంబంధించి, బెంగుళూరులో జరుగనున్న త్రైపాక్షిక సమాలోచనలకు వెడుతూ, సంజీవరెడ్డిగారుయిక్కడికి వచ్చారు.

శ్రీయుతులు కల్లూరి సుబ్బారావు, టి. రాజశేఖరరెడ్డి తదితరులు కలుసుకొని తుంగభద్ర హైలెవెలు కాలువ దర్యాప్తును ఉత్తరువు చేసి నందుకు తమ కృతజ్ఞత తెలియజేశారు.

దానిని పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, మిగిలిన పనులన్నింటికంటె ముందుగా అమలుజరిగేట్లు చేయడానికి మంత్రిగారు తమ పలుకుబడిని వినియోగించాలని కోరారు.

అనంతపురంలో రైల్వే లైనుపై లెవెల్ క్రాసింగువద్ద ఓవర్ బ్రిడ్జిసాధ్యమైనంత త్వరగా కట్టేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తానని సంజీవరెడ్డిగారు హామీయిచ్చారు. మేడా సుబ్బయ్యశెట్టి (చైర్మన్) గారి నాయకత్వాన పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు బి. భోగప్ప, ప్రభృతులు సంజీవరెడ్డిగారిని కలుసుకొని కొన్ని ఆఫీసులను శాశ్వతముగా యిక్కడ పెట్టాలని కోరారు. పట్టణంలో 300 ఇళ్లుఖాళీగా ఉన్నవని అర్థసెలల్లో మరో 300 ఇళ్లు ఖాళీ అవుతాయని రెవెన్యూ బోర్డు, విద్యాశాఖ డైరెక్టరు, వ్యవసాయశాఖ డైరెక్టరు, కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు, వగైరా కార్యాలయాలకు కావలసిన ఇళ్ళు దొరకుతవని, అనంతపురానికి కర్నూలుకు 90 మైళ్ళకన్నా ఎక్కువ లేదు కనుక పరిపాలన సౌలభ్యం దృష్ట్యాను, పట్టణాన్ని అభివృద్ధి చేసే తలంపుతోనూ, యీ కార్యాలయాలను యిక్కడ యేర్పాటు చేయవచ్చునని, ఉపముఖ్యమంత్రికి తెలియజేశారు. జిల్లా కలెక్టరు భగవాన్దాస్, జిల్లా పోలీసు సూపరెంటెండెంటు సాత్లూరు ఆర్. డి. ఓ. హబిబుల్లాఖాన్ అనేకమంది కాంగ్రెసు ప్రముఖులు ఉపముఖ్యమంత్రిని కలుసుకొని మాట్లాడారు. ఆంధ్ర స్టేటు పోలీసు ట్రైనింగు కళాశాల ఫింగర్ ప్రింట్ బ్యూరో తదితర సంస్థలు త్వరలో నే నెల్లూరు నుండి యిక్కడికి మార్చి, శాశ్వతంగా యిక్కడ పోలీసు సెంట్రల్ రిక్రూటింగ్ సెంటర్ స్కూలు ఆవరణలో యేర్పాటు చేయడ మౌతుందని ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు వెల్లడించారు.

జిల్లా కలెక్టరు పోలీసు సూపరెంటెండెంటు, చైర్మన్, ప్రభృతుల కోర్కెపై బెంగుళూరు నుండి తిరిగి వచ్చేటప్పుడు వనమహోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుటకు పోలీసు రిక్రూటు స్కూలు తనిఖీ చేయుటకు, మున్సిపల్ శారదా బాలికల మున్సిపల్ మిడిల్ స్కూలు భవనానికి శంకుస్థాపన చేయుటకు సంజీవరెడ్డిగారు అంగీకరించారు

జంగాలపల్లిలో పశువైద్య కేంద్రం

ఎస్. ఎస్. వరదాచారి గారిచే ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు, జూను 26: సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజరు శ్రీ ఎస్. ఎస్. గోవిందరాజులుగారు విలేజి గైడు జి. గంగిరెడ్డిగారి సహాయంతో జంగాలపల్లి గ్రామంలో యేర్పాటు చేసిన పశుచికిత్సా కేంద్రము, రిక్రియేషను సెంటరు, లైబ్రరీ, కమ్యూనిటి ప్రాజెక్టు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ ఎస్ ఎస్. వరదాచారిగారు ప్రారంభోత్సవము జరిపారు. కమ్యూనిటి ప్రాజెక్టు ప్రాంతంలో యీ శాఖవారంతా కలిసి గ్రామాభివృద్ధి ప్రణాళికల గురించి చర్చించుట కిదియే ప్రథమము. చిన్న గురువలూరు, నెర్రవాడ గ్రామాలలో రిక్రియేషను కేంద్రాలు యర్రబల్లి, గాంధినగర్, అనంతపురం, చిన్న గురువలూరు గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలను స్థాపించేరు. ప్రతి గ్రామంలో నుకమ్యూనిటి ప్రాజెక్టు కార్యక్రమాలలో గ్రామస్థులు ఉత్సాహంతో పాల్గొంటున్నారు.

ఆంధ్రసెక్రటరియేట్ పార్టీ

కొత్త కార్యవర్గం వివరాలు

కర్నూలు, జూన్ 29: ఈ నెల 19 వ తేదీన ఆంధ్ర సెక్రటరియేట్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఆ సమావేశంలో నూతన కార్యవర్గానికి ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయినారు. మిగతా కార్యవర్గ సభ్యుల పేర్లు ఇవి:

ఉపాధ్యక్షులు: ఆంధ్ర ప్రభుత్వ రెవిన్యూశాఖ సహాయ కార్యదర్శి శ్రీ బి. రామారావ్, అభివృద్ధిశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావ్ గారలు.

నాటకశాఖ డైరెక్టరు: ఆంధ్ర ప్రభుత్వ హోమ్‌శాఖకు చెందిన శ్రీ జి. వీరరాజు.

కార్యదర్శి: అభివృద్ధి శాఖకు చెందిన శ్రీ టి. సుబ్బయ్యరాజు, సహాయ కార్యదర్శి: ఆర్థిక శాఖకు చెందిన శ్రీ ఎస్. బుచ్చిరాజు.

కోశాధికారి: రెవిన్యూశాఖకు చెందిన శ్రీ ఆళ్ళ పిచ్చయ్య, కార్యవర్గ సభ్యులు: శ్రీ టి. వెంకట్రామయ్య (రెవిన్యూశాఖ), కె. వీరరాజు (విద్య, ఆరోగ్యం, స్థానిక పరిపాలనాశాఖ), డి. నరసింహారావ్ (పబ్లిక్ వర్క్సు శాఖ), జె. వీరాస్వామి (న్యాయశాఖ) డి. ఎమ్. వి. హెచ్. నారాయణమూర్తి (న్యాయశాఖ); శ్రీ కృష్ణమూర్తి (ఆర్థికశాఖ), శ్రీ కె. శ్రీరాములు (హోమ్‌శాఖ) గారలు.

ప్రొద్దుటూరులో పిల్లల పార్కు

మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

ప్రొద్దుటూరు, జూన్ 26: మునిసిపల్ ట్రావెలర్సు బంగళాకు ఉత్తర దిశనయున్న స్థలములో సెంట్రల్ ప్లానింగు కమిటీవారిచ్చు నిధి గాక మిగత మొత్తము మునిసిపల్ నిధినుంచి ఖర్చు చేసి పిల్లలకు ఒకపార్కు నునిర్మించవలసిందని ఓర్డింగు సూపర్వయిజరు శ్రీ ప్రభాకరరావుగారి సూచనను పురపాలక సంఘంవారు నిన్న సాయంకాలం సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి చైర్మన్ శ్రీ జూటూరువెంకటసుబ్బయ్యశ్రేష్టిగారు అధ్యక్షత వహించారు.

డాక్టరు శేషాద్రిరెడ్డిగారి కాంపౌండుగోడవిషయంలో ప్రభుత్వం వ్రాసిన జాబు అందుపై శ్రీ శేషాద్రిరెడ్డిగారి గారి జవాబు సభ్యులకు ఎరుకపరచారు.

అందుపై డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు 18 వ సెక్షను 1 వ సబ్ సెక్షను ప్రకారం ఏ సభ్యుడైననూ ప్రత్యక్షముగాగాని, పరోక్షముగాగాని చర్చింపబడే తీర్మానములో ప్రమేయం ఉన్నట్లయితే అట్టి సభ్యుడు అట్టి తీర్మాన చర్చలలోనూ, ఓటింగులోనూ పాల్గొనకూడదని, శ్రీ పి. యర్రమునిరెడ్డిగారూ, శ్రీ శేషాద్రిరెడ్డిగారి అభిమానులు గాన వారు పాల్గొనకూడదని శ్రీ డాక్టరు జి. వెంకటరెడ్డిగారు ఆక్షేపణ తెలియజేశారు.

ఆ సెక్షను డబ్బువిషయానికి సంబంధించినదని, యిందు ఆ ప్రసక్తి లేదని కమీషనరుగారు విశదీకరించిరి.

కొంత తర్జనభర్జనల అనంతరం చైర్మనుగారు డాక్టరు వెంకటరెడ్డిగారి సలహాను త్రోసిపుచ్చారు.

కాంపౌండుగోడ కట్టినస్థలము అక్రమణ న్యాయసమ్మతముగా ఎంతేయున్నదో, దానికి మార్కెటు ప్రకారం ముదరా యివ్వగలవాడనని జవాబు వ్రాసియున్నారు గనుక తర్జనభర్జనలతోనిమిత్తము లేకుంటా కర్తవ్యమాలోచింపనుని శ్రీ పాణ్యం యర్రమునిరెడ్డిగారు సలహా యిచ్చారు.

"ప్రభుత్వ మాదేశించిన ప్రకారం తీర్మానించిన బాగుండును. ఎందరెందరో తెలివైన అధికారులు యోచించి చేసిన నిర్ణయమిది." అని డాక్టరు జి. వెంకటరెడ్డిగారు అన్నారు.

కొంతచర్చ జరిగినమీదట ప్రభుత్వం జాబు, అందుపై డాక్టరు శేషాద్రిరెడ్డి వారి జవాబు పరిశీలించి, న్యాయసమ్మతముగా పరిష్కారం చేయవలసిందని కమీషనరును కోరుతూ తీర్మానించిరి.

శ్రీరాములు పేటలో నివసించేవారంతా చాలబీదవారు, వారంతా దొరుస్థానంస్కీము విధుల ప్రకారము రోను వేసి, వంతెనలు వేయుట కగు ఖర్చు భరించేపరిస్థితిలో లేరు గనుక శ్రీరాములుపేట టౌనుప్లానింగు స్కీము నిబంధనలను సడలించి, రోడ్లు వేయుటకు మునిసిపాలిటీకి అనుమతి యివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పుల్లంపల్లి కర్మగారికి సన్మానం

నెల్లూరు, జూన్ 28: నెల్లూరు వర్తమానసమాజంవారు నిన్న సాయంకాలం తిక్కనజయంతి సందర్భమున పుల్లంపల్లి సోమశేఖర కర్మగారికి రు. 116/-లు బహూకరించి సత్కరించారు.

సభకు [illegible] వేదశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. [illegible] సన్మానించారు.

బెంగుళూరు-తిరుమల బస్సు సర్వీసు

త్వరలో దేవస్థానంతో పరిష్కారం

తిరుపతి, జూన్ 26: మైసూరు నుంచి తిరుమలకు వచ్చే యాత్రికులకు సరియైన ప్రయాణ సౌకర్యం లేక చాలా యిబ్బందిగా ఉన్నదని మంచి రోడ్లు బస్సులు వగైరా ఉన్నప్పుడు ప్రయాణీకులను యింకా యిబ్బంది పాలుచేయడంమంచిదిగాదని యీ విషయమై త్వరలో ఆంధ్రప్రభుత్వంతో సంప్రదించి బొంబాయి ప్రభుత్వంతో చేసుకొన్నట్లుగానే బస్సు సర్వీసు విషయంలో ఆంధ్ర ప్రభుత్వంతో గూడా ఒక యేర్పాటు చేసుకోదలచామని మైసూరు ప్రభుత్వం హోంశాఖా మంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్పగారు మొన్న యిక్కడికి వచ్చిన సందర్భంలో చెప్పారు.

సిద్ధ వీరప్పగారు మొన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. చంద్రగిరి ఆర్. డి. ఓ. వి. ఆర్ నాయుడు, ఎం ఎల్. ఎ. (మైసూరు) ఇంకా అధికార అనధికార ప్రముఖులనేకులు వారికి స్వాగతమిచ్చారు. హోంమంత్రి గౌరవార్థం, స్థానిక బ్యాంకు డైరెక్టరు శ్రీ టి. ఎన్ గోవిందస్వామి చెట్టిగారు తిమ యింట్లో తేనీటివిందు చేశారు.

ఆ సందర్భంలో జరిగిన సభకు దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. అన్నారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ నాయుడుగారు దేవస్థానం వారు ఇంతవరకు యాత్రికులకు కల్పించిన సౌకర్యాలనువివరించారు. మైసూరు నుంచి, యాత్రికులు సరాసరి తిరుమలకు వచ్చేందుకు, దేవస్థానం వారు యేర్పాటు చేసి ప్రయాణీకుల యిబ్బందులను తొలగిస్తారని ఆశిస్తున్నామని శ్రీ నాయుడు గారన్నారు. తిరుపతి వచ్చే యాత్రికులలో నూటికి 40 మంది మైసూరు నుండీ వస్తున్నారు గాబట్టి దేవస్థానంబోర్డులో మైసూరుకు ప్రాతినిధ్యం కల్పించాలని గూడా ఆయన సూచించారు.

అన్నారావుగారు మాట్లాడుతూ ఘాట్ రోడ్డు దేవస్థానంవారు స్వయంగా వేసిన రోడ్డని ప్రైవేటు బస్సులు దానిపై తిరిగే వీలులేదని బెంగుళూరు నుంచి తిరుపతికి రోజూ రెండు బస్సులు దేవస్థానం నడప వచ్చునని అన్నారు. మైసూరు మంత్రిగారు, యీ ఆలోచన బాగానే ఉన్నదని అన్నారు.

మంత్రి సిద్ధవీరప్పగారు మాట్లాడుతూ, ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు యిరుగు పొరుగు ప్రభుత్వాలు, స్నేహసౌహార్దాలతో మెలగాలి. మన మే రాష్ట్రంలోని వారమైనా అందరమూ భారతీయులమే నన్న సంగతి విస్మరించరాదు అని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో నెలకొల్పుకుంటున్నందుకు, ఆంధ్రులను అభినందించారు.

రెవిన్యూ మంత్రి పర్యటన

కొల్లేటిప్రాంత గ్రామస్థుల ఇబ్బందుల విచారణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూను 27: కొల్లేటి గ్రామాల సమస్యల విషయమై తెలిసికొనే నిమిత్తం కొల్లేటిలో పర్యటించే వుద్దేశంలో రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నిన్న ఉదయం యిక్కడకు వచ్చారు. కాని నిన్న ఉదయం నుంచే అధికంగా వర్షం కురుస్తూండడం వల్ల వారు కొల్లేటి అంతర్భాగంలో పర్యటన విరమించుకుని, కొల్లేటి పరిసర గ్రామాలైన చాటపర్రు, దోసపాడు, పోతునూరు, గుండుగొలను, శ్రీపర్రు గ్రామాలు పర్యటించారు. ఈ పర్యటనలో శ్రీ జి. సింహాద్రి (జిల్లా కలెక్టరు) శ్రీ ఎల్. జె. విక్టర్ (సూపరింటెండెంటు) శ్రీ అల్లూరి బాపినీడు, (జి. కాం. సంఘాధ్యక్షులు) శ్రీ చింతలపాటి మూర్తిరాజు, ఎం. ఎల్. ఏ. శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ఎం. ఏ. మొదలైనవారున్నారు.

చాటపర్రులో శ్రీ మాగంటి సీతారామదాసుగారు, పోతునూరులో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు మంత్రిగారికి స్వాగత మిచ్చారు. అన్ని చోట్ల మంత్రిగారు స్థానిక ప్రజల సమస్యలను శ్రద్ధతో విన్నారు. ప్రభుత్వం వారి బంజర్ల పంపకపు విధానాన్ని వివరించారు.

ఈ సాయంకాలం రహదారీ బంగళాలో కొల్లేటి గ్రామాలైన గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, ఆగడాల్లంక, గ్రామస్థులు మంత్రి గారిని సందర్శించి తమ కష్టనిష్ఠూరాలు విన్నవించుకొన్నారు. (స్వ. వి.)

జూదరులకు జరిమానా

మంగళగిరి, జూన్ 28: ఇటీవల మైలవరంలో గల యర్రబాలెం గ్రామంలో జూదమాడుచున్న 9 మందిని మంగళగిరిటౌన్ పోలీసువారు అరెస్టుచేసి వారివద్దవున్న సుమారు రు. 140/-లు స్వాధీన పరచుకొన్నారు. వారందరిని స్థానిక సబ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపర్చగా ఒకొక్కరికి రు. 15/-లు చొప్పున జరిమానా విధించారు. పై 9 మందిలో ప్రథముడు [illegible] రు. 60/-లు మరోయిద్దరికి చెరొక 60 రు. లు జరిమానా విధించారు.

క్రీడారంగం

వింబుల్డన్ సెమి ఫైన లుకు మిస్ కానలి

లండన్, జూన్ 28: రెండు సం॥లు వరుసగా వింబుల్డన్ టెన్నిస్ స్త్రీల ఛాంపియన్ షిప్‌ను సాధించి, మళ్ళి మూడవసారి పోటీచేస్తున్న అమెరికన్ ప్రతినిధి మిస్ మారీన్ క్నాలీ నేడు క్వార్టర్ ఫైనల్సులో స్వదేశీయురాలూ, మాజీ వింబుల్డన్ ఛాంపియనూ అయిన మిసెస్ మార్గరెట్ డ్యూపాంట్‌ను ఓడించింది.

జమైకా ప్రతినిధి మిసెస్ ప్రాట్ ప్రముఖ అమెరికన్ పోటీదారు మిస్ షర్లీ ఫ్రైని ఓడించింది. సింగిల్స్ రన్నర్ అప్ అవుతుందని భావించబడుతున్న మిస్ డోరిస్ హార్ట్, మిస్ లూయిస్ బ్రోలు కూడా సెమిఫైనల్సులో ప్రవేశించారు.

మిక్సెడ్ డబుల్స్ రెండవ రౌండులో నరేశ్ కుమార్, మిసెస్ హామర్స్ (బ్రిటన్) లు న్యూజిలాండ్ ప్రతినిధుల చేతిలో ఓడిపోయినారు.

బ్రిటిష్ పర్యటనలో పాకిస్తాన్ తొలి ఓటమి

షెఫీల్డు, జూన్ 24: నేడిక్కడి యార్క్ షైర్ క్రికెట్ జట్టు పాకిస్తాన్ జట్టును 7 వికెట్ల తేడాలో ఓడించింది. పాక్ కాప్టెన్ కర్దార్ సెంచరీ చేసినప్పటికీ లాభంలేకపోయింది. బ్రిటిష్ పర్యటనలో పాకిస్తాన్ జట్టుకు కలిగిన మొదటి ఓటమి యిదే.

మొదటి ఇన్నింగ్స్-యార్క్ షైర్ 443 (9 కి డిక్లర్డు), పాకిస్తాన్ 199, రెండవ ఇన్నింగ్స్-పాకిస్తాన్ (ఫాలో ఆన్) 356 (కర్దార్) 139, వకిర్ హసన్ 75, (మహమద్ అస్లాం 57), యార్క్ షైర్ 3 వికెట్లకు 124.

ఇండియాలో క్రికెట్ శిక్షణకు వారెల్

కలకత్తా, జూన్ 29: వెస్టిండీస్ ఆల్ రౌండ్ క్రికెట్ యోధుడు వారెల్ ఆగస్టు చివరిలో ఇండియాలో క్రికెట్ శిక్షణ ఇచ్చేందుకు రాగలడని తెలుస్తున్నది. భారత నేషనల్ స్పోర్ట్స్ క్లబ్బువారి శిక్షణ ప్రణాళిక ప్రకారం ఇతడిని పిలుస్తున్నారు.

రేడియో

శుక్రవారం, జూలై 2

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7-0 తెలుగు వా॥ 7-15 మద్రాస్ (బి) వలె 7-30 మద్రాస్ వలె 8-0 ఆంగ్లవార్తలు.

మ॥ 1-0 (బి) వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీ వా॥ 1-50 తెలుగు వా.

సా॥ 4-0 గానసుధ (రి) 5-30 అద్దేపల్లి వీరరాఘవులు—పాదస్వరం 6-0 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగు వా॥ 7-15 గ్రామ కార్యక్రమం 7-30 విత్రవప్తం నాటిక హితశ్రీ 7-45 మంగళంపల్లి బాలమురళీకృష్ణ టి. కేశవులు (వ) ఎల్లా సోమన్న (మృ) 9-0 ఆంగ్లవా॥ 9-15 వాద్యబృందం 9-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7-0 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా॥ 7-30 పార్వతీ, తంగమ్మ 'దీక్షితర్' కృతులు 8-0 ఆంగ్లవార్తలు.

మ॥ 12-30 కె. బలరామయ్య (వే) 1-0 మహిళామండలి (త) 1-30 (రి) 1-40 హిందీ వా॥ 1-50 (రి) 2-0 తమిళ వా॥ 2-10 (బి) వలె.

సా॥ 4-0 (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 మనోన్మణి రంగస్వామి 6-0 ఆంగ్లవా॥ 6-15 ప్రాంతీయ వా॥ (త) 6-25 ఎం. వెంకట్రామన్ శ్రీనివాసన్ వీణ 7-0 పెరియ పురాణ కీర్తన 7-15 తమిళ వా॥ 7-30 సంధ్యాగానం 7-45 విజయవాడ వలె 9-0 ఆంగ్లవా॥ 9-15 ఇండియాలో శాస్త్రీయ పరిశోధనలు (ఆంగ్ల ప్రసంగం) డా॥ ఎస్. భగవంతం 9-30 (బి) వలె 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 నాగస్వరం (టి. ఎన్. ఆర్.) 7-30 ఎ వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1 (రి) 1-30 ఆంగ్ల వా 1-40 (రి) 1-50 తెలుగు వా. 2 వనొలిన్ 2-15 సి. వి. సంపూర్ణం.

సా॥ 4 తిరుచి వేలుస్వామి 4-30 ఎ వలె 5-30 ఎ వలె 6-15 ప్రాంతీయ వా. 6-25 తెలుగుతల్లి, పి. భానుమతి 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 కథానిక 7-30 కన్నడ ప్రసంగం 7-45 మంగళంపల్లి బాలమురళీకృష్ణ, 9 ఎ వలె 9-30 ఘంటసాల వెంకటేశ్వరరావు (ఎ. వి. జన్. వాద్యగోష్ఠితో) 9-50 శాస్త్రీయ సంగీతం (రి) 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాతి 7 తెలుగు వా 7-15 ఎం. ఎస్. మహాదేవన్ 7-45 సింఘా జాగీర్దార్ 8 ఆంగ వా. 8-15 హిందీ వా. 8-30 [illegible]

మ॥ 12-30 (రి) 12-50 [illegible] వా. 1 వాదంగ 1-10 (రి) 1-50 తెలుగు వా.

సా॥ 5-30 సుబ్బాన్ ఖాన్ [illegible] 5-45

ఆటవిక జాతుల పురోభివృద్ధి

కర్నూలు జిల్లా మహాసభ అభ్యర్థన

ఆత్మకూరు, జూన్ 24: నల్లమల అరణ్య ప్రాంతీయ చెంచు మహాజనసభ, చెంచు సహకార సంఘ వార్షికోత్సవ మహాసభ రహదారి బంగళా వద్ద జరిగినది. జిల్లా కలెక్టరు శ్రీ నయ్యరు అహమ్మదు అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో విలువిద్య పోటీలు జరిగినవి. చెంచుబాలికల నృత్య ప్రదర్శన జరిగింది. జిల్లా అటవీ శాఖోద్యోగి శ్రీ టి. వి. సుబ్బారావుగారి సతీమణిగారిచే బహుమతీ ప్రదానం జరుపబడింది.

మహాసభలో పలువురు ప్రముఖ అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. సహకార సంఘ సూపర్వైజరుగారు సమావేశ వుద్దేశ్యాలను వివరించారు. అధ్యక్షులు మాట్లాడుతూ చెంచు జాతీయుల అభివృద్ధికి ప్రభుత్వం తగు సహాయం చేయగలదని సహకార సంఘాలలో విరివిగా చెంచులు పాల్గొనాలనీ కోరారు. తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

పిదప సంఘ డైరెక్టర్ల సమావేశం జరిగింది. సూపర్ వైజరుగారు నివేదిక చదివారు. పిదప విద్యార్థినులు జాతీయ గీతం పాడారు. వందన సమర్పణతో సభ ముగిసింది. పిదప అన్నదానం జరిగింది.

భజన్ 6 మరాఠీ కార్యక్రమం 6-30 తలత్ మహమూద్ 6-40 స్థానిక ప్రకటనలు 6-45 హైదరాబాదులో వరిపంట ప్రసంగం పంటపాటలు డి. శకుంతల 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7-45 కన్నడ వా. 8 మద్రాస్ వలె 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 తబ్లా 9-45 ఖయాల్ 10-15 తబ్లా 10-30 ప్రసారసమాప్తి.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 30:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి ఎడ్వర్డుబొమ్మ

సేల్సుటాక్సుతో సహా	రు. 58-0-0
పిల్లా బంగారం తులం	రు. 86-14-0
మూసి బంగారు	రు. 85-12-0
సీమవెండి తులం100కి రెడి	రు. 155-0-0
చిల్లర ధర	రు. 1-10-0

వేరుశనగ

(531 పా॥ 1-కి ఎప్పుకోస్తా గిద్దంగుల మిషిన్-సేల్సుటాక్సుతో సహా) రు. 138-142-0-0

వేరుశనగనూనె ఎప్పుపెల్లర్ బిలో 8% (500పా.) రెడి చిల్లరధర రు. 264-0-0

గింగాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు	రు. 29-8-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	29-8-9
రాజా బ్రాండ్	రు. 28-8-9

పంచదార

పోర్మోసా	(224 పా)	84-0-9
స్పానిష్	(138 పా)	50-0-9

ప్రకటన

నూజివీడు (కృష్ణా జిల్లా) లో మా ఆంధ్ర దినిక పత్రిక వార భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ P. V. సూర్యనారాయణరావుగారి స్థానే శ్రీ వాసు బంది రామ శేషుగారిని తే 17-6-54 దిమొదలు మాయేజెంట్లుగా నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

టెండరు నోటీసు

1954-55 సం॥మునకు హోళలగుంది పంచాయతిబోర్డు ఆఫీసుకు కావలసిన స్టేషనరి సామానులు, ఆఫీసు ఫర్నిచరు రోడ్డు రిపేరు పాయిఖానాకట్టునిమిత్తము టెండరు కావలసియున్నది. 5-7-54 తేదిలోపల సీల్డు టెండర్లు పంపించ కోరబడుచున్నవి. వివరములు ఆఫీసులో తెలుసుకొనవలెను.

ఖాలి వీరనగౌడు,

ప్రెసిడెంటు.

హోళలగుంది పంచాయతీబోర్డు ఆఫీసు.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

మద్రాసు సిటీ నీటి సప్లయి అభివృద్ధి విషయమై ప్రటికన

కిల్పాకు సాపు వద్ద 36" వాల్వులకు అవసరమైన కొన్ని రిపేర్లు చేయగలందులకై, 1954 జూలై 3-వ తేది శనివారం రాత్రి 9 గం॥ల నుండి 11 గం॥ల [illegible] నీటి [illegible]

కమీషనరు.

రిప్పన్ బిల్డింగ్సు, 30-6-1954

బళ్ళారిలో 144 సెక్షన్

ఆంధ్రసమితి కార్యదర్శి విమర్శ

బళ్ళారి, జూన్ 28: "బళ్ళారిలో అశాంతిని రెచ్చగొట్టి కృత్రిమ వాతావరణాన్ని భ్రమింపజేసి, రాష్ట్ర పునర్నిర్మాణ సంఘమును బళ్ళారి రాకుండా చేయుటకే 144 సెక్షన్ ప్రభుత్వం అమలు జరిపింది. ఇట్టి చర్యలు సత్యాన్ని దాచిపెట్టలేవు కేంద్రప్రభుత్వాన్ని మోసంచేయలేవు రాష్ట్ర పునర్నిర్మాణసంఘాన్ని బెదిరించలేవు" అని బళ్ళారి ఆంధ్రసమితి కార్యదర్శి శ్రీ వై. మానుమంతరావుగారు విమర్శిస్తున్నారు.

బళ్ళారిలో ఆంధ్రులకు, ఆంధ్రవాదమునకు దినదినము బలము పెరుగుతున్నది గాబట్టి దానిని అరికట్టుటకు యిది యొక దుష్టమార్గం. లేనియెడల వీధి వీధినా 600 మంది సాయుధ పోలీసు కవాతు ఏమిటి. ఈ బెదిరింపుకుజడియక, పట్టణంలో ప్రతిఒక్కరూ రాష్ట్ర పునర్నిర్మాణ సంఘానికి నిజానిజములు స్పష్టపరచాలి. ఆ బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉన్నది. ముస్లిం సోదరులేగాని తమిళ మరి ఇతరిత భాషా ప్రజలేగాని, దీనితో కార్యసాధన పరుల గుదురని విశ్వసిస్తున్నాము." అని మానుమంతరావుగారు తమ ప్రకటనలో హెచ్చరించారు.

సెట్టి బలిజ సంఘాధ్యక్షుని విమర్శ

బళ్ళారి సెట్టి బలిజ మహాజనసంఘాధ్యక్షుడు అకుల వెంకటస్వామిగారిలా వ్రాస్తున్నారు:

బళ్ళారిలో చట్టబద్ధంగా శాంతియుతంగా ఆంధ్రులు తమ హక్కులకోసం ఆందోళన చేస్తుంటే, మైసూరు ప్రభుత్వం ఈవిధంగా ప్రవర్తిస్తున్నదని తెలుసుకొనుటకు యీ 144 సెక్షన్, కేంద్రప్రభుత్వానికి పజ్లాల్ అలీకమీషన్‌కు కనువిప్పు కాగలదు. అనవసరంగా అప్రస్తుతంగా మైసూరు ప్రభుత్వం 144 సెక్షన్ జారీచేసింది. 144 వ సెక్షన్ జారీచేయవలసిన దుర్ఘటనలేమీ జరుగలేదు. అలాంటి దుర్ఘటనలకు అవకాశ...

'ఎస్టిమేట్లుతయారైన విద్యుచ్ఛక్తి స్కీములు అమలు జరపాలి'

పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెస్ విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 30: కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ స్కీములూ, పెద్ద ఇరిగేషన్ స్కీములూ అమలుజరిపే విషయంలో ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళాలని ఈనెల 28 వ తేదీన ఆంధ్రరత్న భవనంలో జరిగిన పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, అక్కినేని భాస్కరరావ్, కుదరవల్లి విశ్వేశ్వర రావ్, పేట బాపయ్య, రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి, కలపాల సూర్యప్రకాశరావ్, కస్తల ఉమా మహేశ్వరరావ్, గారలను రాయబార సభ్యులుగా నియమించారు. జిల్లా క్రెడెన్షియల్ కమిటీకి శ్రీయుతులు చౌప్పరపు వెంకయ్య, దూబకుంట రాఘవులు, చేదిళ్ళ భగవానులు శాస్త్రిగారలను నియమించారు.

మద్యపాన నిషేధాన్ని రద్దుచేయించడానికిగాను కాంగ్రెసు వ్యతిరేక శక్తులు సాగిస్తున్న శాసనోల్లంఘన కార్యక్రమాలనూ, ప్రచారాన్నీ అరికట్టడానికీ, మద్యనిషేధ చట్టాన్ని ఇంకా కఠినంగా అమలుజరిపే విషయంలో ప్రభుత్వానికి సహాయపడడానికీ ఈదిగువ సభ్యులను నియమించారు:

నందిగామ తాలూకా:- కస్తల ఉమా మహేశ్వరరావ్, దమ్మాలపాటి వెంకటప్పయ్య, కాకాని వెంకటసుబ్బయ్య గారలు. నూజివీడు తాలూకా:- అక్కినేని అచ్యుతరామయ్య, వాడెర్ల సత్యనారాయణ, వంకదారు మంగళాద్రిగారలు, తిరువూరు తాలూకా:- శ్రీరామ కృష్ణయ్య, అత్తునూరు బాపిరెడ్డి, పుక్కడపు రామారావ్ గారలు. గన్నవరం తాలూకా:- శ్రీ కుదరవల్లి విశ్వేశ్వర రావ్, చౌప్పరపు సుబ్బారావ్, నూకాల రామస్వామిగారలు, విజయవాడ తాలూకా:- బొమ్మ జనిరెడ్డి, దేవినేని మాధవరావ్, గన్నె వెంకటరత్నంగారలు.

లక్షలాది ప్రజలకు అనేక విధాల మేలు కలిగించే మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలుజరిపే విషయాలలో ప్రభుత్వానికి సహాయపడ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేశారు.

జమీందారీ రద్దుచట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న గ్రామాలలో ఇప్పుడు సర్వే జరుగుతున్నది. ఆకార్యక్రమంలో రైతులకు నష్టం రాకుండా ఆ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి కమిటీలను నియమించే అధికారం అధ్యక్షునికి ఇస్తూ ఒక తీర్మానం చేశారు.

విజయవాడ రేడియో కేంద్రంలో 50 కిలోవాట్ల యంత్రం నెలకొల్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు. నందిగొండ ప్రాజెక్టును తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్పించమని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానంచేశారు. వచ్చే రెండు ... ప్రారంభించే సమాజ వికాస కార్యక్రమాలలో కొన్నింటిని పశ్చిమకృష్ణా జిల్లా మెట్టప్రాంతాలలో ప్రారంభించవలసిందిగా మరో తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికి సేకరించబడుతున్న జాతీయ ఋణానికి విరివిగా విరాళాలు సేకరించమని కాంగ్రెసు సేవకులకు విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేశారు.

కృష్ణాజిల్లాలో నందిగామతాలూకా జగ్గయ్యపేట ప్రాంతానికిన్నీ, గన్నవరం తాలూకా గోపువానిపాలెం, మంటాడ, తాడంకి, గురజాడ మొదలయిన గ్రామాలకూ, విజయవాడ తాలూకా వణుకూరు మొదలైన ప్రాంతాలకు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సప్లయిచేసే స్కీములు 1952 లోనే తయారయినవి. కాని, వాటిని యింతవరకు అమలు జరుపలేదు. కనుక ఎస్టిమేట్లు తయారయిన స్కీములను వెంటనే అమలు జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సుప్రసిద్ధ కాంగ్రెసు కార్యకర్త అనుముల రామగోవిందశర్మగారి మృతికి సంతాపం తెలుపుతూ, ఆయన ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థించుతూ ఒక తీర్మానంచేశారు.

...మిస్వడుని ఆంధ్రులు హామీయిస్తారు. అలాంటప్పుడు 141 సెక్షను అధికారులు రద్దుచేయాలి. అలాచేస్తే, బళ్ళారి పౌరులు తమ అభిప్రాయాలను ఫజుల్ అలీకమీషన్ యెదుట వ్యక్తంచేసి, రాజ్యాంగచట్టంలో హామీ యిచ్చిన ప్రకారం తమ హక్కులను రక్షించుకో గలుగుతారు.

బళ్ళారి ఆంధ్రుల శపథం

"ఆంధ్రరాష్ట్రంలో కలసిపోవుటకు, మాకు న్యాయంగా ఉన్న హక్కును ర్రింపబడేవరకూ, విశ్రాంతి తీసుకోను, చట్టబద్ధమైన మార్గాలన్నింటి ద్వారా, పోరాటం సాగించి తీరుతాను" అని యీ పట్టణంలోనూ, వివిధ ప్రాంతాలలోనూ మొత్తం 18 వేలమంది శపథం తీసుకొన్నట్లు తెలియవచ్చింది.

కర్నల్ దయుజ్‌కు ఆశ్రయం

బొగొటా, జూన్ 30: గ్వాటిమాలా అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన కర్నల్ దయాజ్ ప్రస్తుతం గ్వాటిమాలలోని మెక్సికో రాయబారి కార్యాలయంలోనే తలదాచుకుంటున్నాడని పెనామా రేడియో వార్తలు తెలుపుతున్నవి.

ఆంధ్రఆయుర్వేదపరిషత్తు పరీక్షా ఫలితములు

విజయవాడ, జూన్ 28: గత మార్చి నెల యందు జరిగిన వైద్య విద్వాన్ పరీక్షయందు యీ దిగువ నెంబర్లు కలవారు ఉత్తీర్ణులైనారు.

1 7 10 18 22 46 50 55 62 64 65 66 71 75 81 88 90 95 98 99 104 108 127 141.

దీరాల విమానం పూడపాడు గ్రామమునకు తెమలేరి చేసిన దృశ్యం ... (photo caption, partly illegible)

గవర్నర్ శ్రీ త్రివేదీ దంపతులు జూన్ 26 వ తేదీన విశాఖపట్టణంలోని ప్రేమసమాజాన్ని సందర్శించినప్పటి ఫోటో.

"పంటల ధరలు పడిపోకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలి"

వెనుకటి హామీలను అమలు జరపాలని రంగాగారి హెచ్చరిక

అహమదాబాద్, జూన్ 29: పంటల ధరలు పడిపోకుండా తగిన చర్యలు తీసుకుంటానని కేంద్ర ప్రభుత్వం లోగడ చేసిన ప్రకటనలను వెంటనే ఆచరణలో పెట్టకపోతే ముందుముందు ఆహార కొరతకు మళ్ళీ దోహదం చేసినట్లవుతుందని కృషికార్ లోక్ పార్టీ నాయకుడు ఎన్. జి రంగాగారు ఇవాళ ఒక హెచ్చరిక చేశారు.

ఇక్కడ ఒక పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ధరలు పడిపోవటం వల్ల దెబ్బతింటున్నదనీ, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ధాన్య సేకరణ ధరల స్థాయికైనా నేటి ధరలను పెంచకపోతే, ఈసారి నాట్లకాలానికి, ఆహార ధాన్యాలు నాటడానికి రైతులు సంకోచించే పరిస్థితి ఏర్పడ గలదని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల ధరలు మాత్రే కల స్థాయి వరకూ పడిపోయినవి. అయితే వ్యవసాయ ధరలు యథాతథంగా ఉండిపోయాయి. ఈ రెంటికీ లంకరు అందటం లేదు అని రంగాగారు చెప్పారు.

కర్తవ్యం

కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రి ఇదివరకూ ఇచ్చిన వాగ్దానం ప్రకారం నిర్ణీతంత ధాన్యం కొని నిలవ చేయాలి. దీనివల్ల రైతులు తిరిగికోలుకోగలరు. పైగా దీనివల్ల కరువులు వచ్చినప్పుడు ఆ ధాన్యం నిలవచేస్తే ఎటునించి రావటోచ్చినా తట్టుకుందికి పోమతి ఏర్పడుతుందని ఆయన సూచించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి అవలంబించిన పబ్బు బిగించుకు మార్పుచే విధానం ఈ పంటల ధరలు పడడానికే కాకుండా అసలు దేశ వ్యాప్తంగా నిరుద్యోగులు ప్రబలడానికి కారణమని ఆయన విమర్శించారు.

భారీ పరిశ్రమలని ఉద్ధరించడానికి బోలెడు సంస్థలు పెంపొల్పటం అవసరమని తోచిన ప్రభుత్వానికి, రైతులకి ఋణాలు ఇచ్చి సహాయపడడానికి నిధిని పెంచించడం అవసరమని తోచలేదని విమర్శిస్తూ, జాతీయ ప్రణాళిక పేరిట సేకరించే ఋణంలో కనీసం సగమైనా దీనికి ప్రత్యేకించడం అవసరమని రంగాగారు అన్నారు.

మూజీగీత పనివారు

మాజీ సీత పనివారికి కె. ఎల్. సి. ముద్రలు ఇవ్వడానికి కొంతకాలం మద్యనిషేధాన్ని వ్యతిరేకిస్తున్నందుకు కానీసి, ముఖ్యంగా, వారికి మార్గాంతరం చూపడంలో ప్రభుత్వ సహాయం ఆవశ్యకతను చాటడానికేనని ఆయన విశదీకరించారు.

గోధుమల ధరలు తగ్గుదల

ఆహారమంత్రి వివరణ

లక్నో, జూన్ 29: గోధుమల ధరలు హఠాత్తుగా పడిపోయినవనీ, అయితే, ఈ ఏడు గోధుమల ధరమణుగు 10 రూ॥ లకు నిర్ణయించి, రైతులు దెబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకుంటుందనీ కేంద్ర ఆహారమంత్రి రఫీ అహమద్ కిద్వాయి ఇవాళ అన్నారు.

పి. టి. ఐ. విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, వ్యవసాయక ఉత్పత్తిధరలను తగిన విధంగా సర్దుబాటు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ముతక ధాన్యాలధరలు, గోధుమల ధరల తగ్గుదలకు తగిన నిష్పత్తిలోనే ఉన్నవనీ వాటిసంగతి ఇంకా పట్టించుకోలేదనీ ఆయన అన్నారు.

చక్కెర ధరలు

చక్కెరధరలకీ, చెఱకు ధరలకీ ఇటుపై అనుపాతం ఏర్పరచబడుతుందని కిద్వాయి తెలియచేశారు.

సైనికాలలో చెరకు ఉత్పత్తిదారులకూ, పరిశ్రమదారులకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ఏర్పాటు జరుగుతుందనీ, ఇదివరలో, పరిశ్రమదారులు ఏదో ఒకధరకు చెరకుకొని, ఆ పైన తాము ఉత్పత్తిచేసే చక్కెరను ఇష్టంవచ్చిన ధరకు అమ్ముకుంటు వచ్చారనీ, ఇటుపైనుంచి, చక్కెర ధరలకు తగిన నిష్పత్తిలో చెరకు ఉత్పత్తిదారుడికి డబ్బు అందుతుందనీ ఆయన అన్నారు.

ఇందుకు అవసరమైన బిల్లుని త్వరలో పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్నానని కూడా కిద్వాయి చెప్పారు.

భూవసతి గరిష్ఠ ప్రమాణాలు

ఆచార్య భావే విమర్శ

శెరియా, జూన్ 29: భూస్వామ్యానికి గరిష్ఠ ప్రమాణాలు నిర్ణయించినంత మాత్రాన భూపరిమితిలో భూసమస్య పరిష్కారం కాదనీ, ప్రజాసామాన్యంలో హృదయపరివర్తనం రావాలనీ, అసలు భూస్వామిత్వానికి అర్థనిర్వచనమే మారిపోవాలనీ, అప్పుడే ఈ సమస్యవిడగొట్టగలమనీ ఆచార్యవినోబాభావే ఇవాళ ప్రార్థన సమావేశంలో ఉద్ఘాటించారు.

భారావ్లిడియాలో జరిగిన ఈ సమావేశానికి రెండువేలమంది హాజరయ్యారు.

అసలు నేటి సమాజ వ్యవస్థ స్వరూపమే మారిపోవాలి. డబ్బు, ద్రవ్య భూమికి విలువ ఉండకూడదు. ఇటువంటి పరివర్తన గ్రామరాజ్యం ఏర్పడితేనే సాధ్యం అవుతుంది అని ఆచార్య...

భావే అభిభాషించారు,

గ్రామరాజ్యం ఏర్పరచి, గ్రామ పరిశ్రమలని అభివృద్ధిచేయడం, నేటి మరణముంకాల విధింపువిధానం కన్న పటిష్టమైనదనీ, దీనివలన కూడబెట్టిన సొమ్ముని పంచిపెట్టడానికి ఎక్కువ అవకాశం ఉన్నదనీ ఆయన అన్నారు.

డబ్బు పోసినంతమాత్రాన, కావలసిన వస్తువులు లభ్యం కావన్న విషయం ధనికులు గుర్తించిననాడే, వాళ్లు గ్రామ పరిశ్రమలపైపు దృష్టి మళ్లిస్తారు. గ్రామస్థులతో కలుస్తారు. ఆఫీసు పనే కాకుండా, కాయకష్టం చేయాల్సిన అవసరం గుర్తిస్తారు అని ఆయన అన్నారు.

స్కౌట్ల వార్షిక సమావేశం

కర్నూలు, జూన్ 30: భారత స్కౌట్లు, గైడ్ల ఆంధ్రరాష్ట్రశాఖ వార్షికోత్సవం జులై 7 వ తేదీన ఈ పట్టణంలోని మున్సిపల్ హైస్కూలు భవనంలో జరుగుతుంది.

గృహనిర్మాణ సహకార సంఘాలు

అదనపు ఋణసహాయం ఆంధ్ర ప్రభుత్వ ఉత్తరువు

కర్నూలు, జూన్ 30: సహకార గృహనిర్మాణ సంఘాలు నిర్మించే ఒక్కొక్క ఇంటికి ఇచ్చే అప్పు గరిష్ఠ ప్రమాణాన్ని మూడువేల రూపాయల నుంచీ అయిదువేల రూపాయలకు పెంచుతూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. అంటే 1950 లో గ్రామీణ గృహనిర్మాణ ప్రణాళిక అమలు జరపబడినప్పుడు ప్రభుత్వం ఇస్తూ వచ్చినంత ఋణం ఇక ముందు గృహనిర్మాణ సహకార సంఘాలకు లభించ గలదన్నమాట.

ఈ అప్పు గరిష్ఠ ప్రమాణాన్ని కిందటి జూన్ నెలలో అవిభక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిన విషయం పాఠకులకు విదితమే.

1954-55 వ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించబడిన 2, 25,000 రూపాయలకు మించకుండా గృహనిర్మాణ సహకార సంఘాలకు అప్పులు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల రిజిస్ట్రారుకు సూచించింది.

చౌ-ఎన్‌లేకి బర్మా ఆహ్వానం

చౌ సూచనపైననే పంపబడిందట

రంగూన్ జూన్ 30: అరుమాసాల క్రితం బర్మా తనకు పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆసియా వ్యవహారాలగురించీ, చైనా బర్మా సంబంధాలగురించీ, బర్మాతో చర్చలు జరపాలన్ని తాను అభిలషిస్తున్నట్లు ఢిల్లీలో చౌ వ్యక్తపరచిన తరువాతనే బర్మా చౌకి ఆహ్వానం పంపినదని ఇక్కడి రాజకీయ అభిజ్ఞులు సూచిస్తున్నారు.

బర్మాలోని కమ్యూనిస్టు వర్గాలకు సహాయంచేయడంద్వారా బర్మా అంతరంగిక వ్యవహారాలలో కమ్యూనిస్టులు జోక్యం చేసుకుంటున్నారని చెప్పబడుతున్న విషయాలగురించి కూడా నిన్న చౌతో బర్మాప్రధాని మాట్లాడారని తెలుస్తోంది.

ఈ విషయంగురించి తగిన పరిశీలనలు జరుపుతానని, ప్రధాని చౌ చెప్పినట్లుగా భావించబడుతున్నది.

చౌ ఎన్‌లే

కాంటన్, జూన్ 30: ప్రధాని చౌ ఎన్‌లై హాంకాంగ్ నుంచి ఎయిర్-ఇండియా విమానం బెంగాల్ ప్రిన్స్‌లో కాంటన్‌కి గం. 10-46 లకి (స్థానిక టైమ్ను) చేరారు.

ఇక్కడనించి, చైనా విమానంలో యెక్కి పెకింగ్‌కు వెళతారు.

దేశీయ వైద్యకళాశాలలో దశమహోత్సవం

మద్రాస్, జూన్ 29: దేశీయ వైద్యకళాశాల, పరిశోధన శాఖ కలిసి దశమహోత్సవాన్ని జూలై 2 తేదీన కళాశాల ఆవరణలో ఉదయం 9 గం జరుపుతారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 5, Thambu Chetty St., Madras.